ANDHRA JYOTI VIJAYAWADA. Regd No. H 543

ఉదయం

TELEPHONE : 4343

121293.

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 334 విజయవాడ-2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 9 సంచిక 186 విజయవాడ, జనవరి 7, 1969 మంగళవారం 6 పేజీలు 12 పైసలు

కాఫీని ప్రేమించేవారికి ఒక వరప్రసాదం-

సిరిటోన్

ఇప్పుడు మనోహరమైన కాఫీతో కూడ లభిస్తున్నది!

ఈ ఉత్తమ ఆహార పానీయం మెరుగైన ఆరోగ్యం గుణాలతో పాటు సిరిటోన్ (కాఫీ) వంటిస్తోంది.

సిరిటోన్ పుష్కలమైన కోకతో కూడ లభిస్తున్నది.

పార్వతీపురం ఏజన్సీ ప్రాంతంలో గిరిజనులచే పాఠశాల దగ్ధం

దక్షిణి గ్రామంలో పోలీసులపై రెండుసార్లు కాల్పులు

మరికొన్ని ఇళ్లు తగులబెట్టి కొండలలోకి పలాయనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 6—

శ్రీకాకుళం జిల్లా కురుపాం పోలీస్ స్టేషన్ అజ మాయిషీలోని దక్షిణి గ్రామంలో కమ్యూనిస్టు గిరిజనులు గత శనివారం నాటి రాత్రి పాఠశాల భవనానికి నిప్పంటించి, పోలీస్ దళంపై రెండు రౌండ్లు కాల్చినట్టు నే డిక్కడ పోలీస్ కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది

ఆ పాఠశాల భవనంలో పోలీసులు మకాంవేసి ఉన్నారు.

పోలీసులు నాలుగు రౌండ్లు ఎడుడు కాల్పులు జరిపారు.

గ్రామంలో ఖాళీగా వున్న రెండు వరుస ఇండ్లకు కూడా కమ్యూనిస్టులు నిప్పు పెట్టారు. పోలీసులపైన రెండవసారి కాల్పులు జరిపారు.

పోలీసులు ఎదురు కాల్పులు జరపడంతో గిరిజనులు చికటిమాటున కొండలలోకి పారిపోయారు

అదనపు పోలీసు బలగాలు ఆ గ్రామానికి పంపించబడ్డాయి.

కాల్పుల మూలంగా పోలీసు లెవ్వరూ గాయపడలేదు గిరిజనులు ఎంత మంది గాయపడిందీ తెలియలేదు.

గత కొద్ది వారాలుగా పార్వతీపురం ఏజన్సీ ప్రాంతంలో గ్రామాలపై గిరిజనులు పాయుధదాడి జరపడం ఇది ఏడవసారి.

261 మంది గిరిజనుల అరెస్టు

వివిధ రకాల నేరాల క్రింద 261 మంది గిరిజనులను ఇంతవరకు పోలీసులు అరెస్టు చేశారు.

గత ఏడాదిలో అల్లర్లు చెలరేగినప్పటి నుంచి ఇప్పటివరకు పోలీసుల కాల్పులలో ఇద్దరు గిరిజనులు మరణించారు. పోలీసులు దాడులు జరిపినప్పుడల్లా, గిరిజనులందరూ తప్పించుకొని పారిపోయిన దృష్ట్యా, పోలీసుల దర్యవల్ల గిరిజనులలో ఎంతమంది గాయపడినదీ ఖచ్చితంగా తెలియరాలేదు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఆత్మా జయరామ్ ప్రస్తుతం గిరిజన ప్రాంతాలలో పర్యటించి, పరిస్థితిని స్వయంగా తెలుసుకొంటున్నారు.

రెవిన్యూ మంత్రి శ్రీ వి. వి. రాజా గిరి జనసంక్షేమ మంత్రి శ్రీ ఎన్.సిద్ధారెడ్డి కూడా గతవారంలో శ్రీకాకుళంలో పర్యటించారు.

శ్రీకాకుళంలో కమ్యూనిస్టుల అధ్వర్యంలో నిర్వహింపబడుతున్న "గిరిజన సంఘం"తో మొత్తం 80 వేలమంది గిరిజనులలో పదివేల మందికి సభ్యత్వం వున్నట్టు తెలుస్తున్నది.

"స్వరాజ్య సమరంలో అసువులు బాసిన వీరుల చరిత్ర ప్రచురిస్తున్నారట అందులో మన గురించి వుందేమో కనుక్కో."

100 కోట్ల మేరకు దీర్ఘకాలిక ఋణాలు

వచ్చే జూన్‌లోగా సహకార సంస్థలు రైతులకు అందజేయగలవట

న్యూఢిల్లీ, జనవరి 6—

ప్రస్తుత సహకార సంవత్సరంలో దేశంలోని రైతులకు సహకార సంస్థల ద్వారా 100 కోట్ల రూపాయల దీర్ఘకాలిక ఋణాలు అందివ్వగలరని తెలుస్తున్నది

1967-68 సంవత్సరంలో ఇట్టి ఋణాలు 75 కోట్ల రూపాయల మేరకు అంద చేయడం జరిగింది.

దీనితో పాటు సహకార సంస్థలు స్వల్పకాలిక, మధ్య కాలిక ఋణాల క్రింద రైతులకు 450 కోట్ల రూపాయల మేరకు సహాయం చేయగలవు

భూమి అభివృద్ధి సహకారద్యాంకుల డిబెంచర్ కార్యక్రమాల ద్వారా దీర్ఘకాలిక వ్యవసాయ ఋణాలనిచ్చే కార్యక్రమాన్ని. గత నెల అఖరులో బొంబాయిలో జరిగిన అఖిల భారత భూమి అభివృద్ధి బ్యాంకుల సహకార సంఘం సమావేశంలో రూపొందించారు.

అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం రైతులకు దీర్ఘకాలిక ఋణాలనిచ్చే విషయంలో భూమి అభివృద్ధి సహకారద్యాంకులు ముందంజ వేసినవి

ఋణాల సంఖ్య పెరగడం, ఉత్పత్తి విషయంలో వాటి సహాయం దృష్ట్యా ఇటీవలి కాలంలో భూమి అభివృద్ధి బ్యాంకులు ఇచ్చిన దీర్ఘకాలిక ఋణాల ప్రాముఖ్యాన్ని సమావేశం గుర్తించింది.

ఎక్కువ రాష్ట్రాలలో ఋణాలను మైనర్ ఇరిగేషన్, వ్యవసాయ యంత్రాల వినియోగంవంటి అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం ఇవ్వడం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వాలు, రిజర్వ్ బ్యాంకు జీవిత బీమా సంస్థ, వాణిజ్య బ్యాంకులు వంటి వాటితోసహా వివిధ ఏజన్సీలు చందాలు ఇచ్చిన మామూలు డిబెంచర్ల ద్వారా ఈ బ్యాంకులు నిధులను సేకరిస్తాయి. ఈ విషయంలో అయితే కేంద్రం రాష్ట్రాలకు ఎక్కువగా ఋణ సహాయం చేస్తుంది.

వంతెన మీదనుంచి నదిలోనికి బస్సుబోల్తా

పూనా సమీపంలో

దుర్ఘటన: ఇద్దరి మృతి, 30 మందికి గాయాలు

పూనా జనవరి 6—మంగుళూరునుంచి బొంబాయి వెడుతున్న ప్రయివేట్ బస్సు పూనా-సతారా రోడ్డులోని సతారా సమీపంలో ఒక రోడ్డు వంతెన నుంచి నదిలోకి పడిపోయిన దుర్ఘటనలో ఇద్దరు ప్రయాణీకులు మరణించారు, మరి 30 మందికి గాయాలు తగిలాయి.

దుర్ఘటన నిన్న ఉదయం అయిదున్నర గంటలకు జరిగినట్టు సతారా పోలీసులు తెలియజేశారు.

చలిగాడ్పులకు గుజరాత్‌లో తొమ్మిదిమంది మృతి

అహమ్మదాబాద్, జనవరి 6— చలి గాడ్పులకు గురై గుజరాత్‌లో మొత్తం తొమ్మిదిమంది మరణించారు.

శ్రీ గౌతు లచ్చన్న ప్రకటన

రాజమండ్రి, జనవరి 6—నక్సల్‌బారీ తిరుగుబాటు దౌర్జన్య కార్యకలాపాలలో శిక్షితులైన ఉగ్రవాద కమ్యూనిస్టులు పశ్చిమబెంగాల్, ఒరిస్సా రాష్ట్రాల నుంచి శ్రీకాకుళం ఏజన్సీ ప్రాంతాలలోని పరిహద్దు తాలూకాలలోని అక్రమంగా ప్రవేశించారని వారు "గిరిజనులకు" గెరిల్లా యుద్ధశిక్షణను గరపుతున్నారని రాష్ట్ర స్వతంత్ర పార్టీ చైర్మన్, రాష్ట్రశాసనసభ్యులు ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న నేడిక్కడ పత్రికా గోష్ఠిలో వివరించారు.

(మిగతా 4 వ పేజీలో)

ఆటోమొబైల్ వస్తువుల నాణ్యత ప్రాధాన్యం

కేంద్ర మంత్రి శ్రీ రఘునాథరెడ్డి వివరణ

న్యూఢిల్లీ, జనవరి 6—

తమ వస్తువుల నాణ్యతను పెంచాలని, ఉత్పత్తి ఖర్చులను తగ్గించాలని కేంద్ర పారిశ్రామిక అభివృద్ధి శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. వి రఘునాథరెడ్డి నే డిక్కడ ఆటోమొబైల్ పరిశ్రమ యజమానులను కోరారు.

భారతీయ ఆటోమొబైల్, దాని అనుబంధ పరిశ్రమల యజమానుల సంఘం తొమ్మిదవ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ మంత్రి ఈ విషయం చెప్పారు సరుకులు నాణ్యంగా లేకపోవడానికి ఆటోమొబైల్ పరిశ్రమదారులు, విడి భాగాల ఉత్పత్తిదారులు ఒకరిపై ఒకరు విందలు వేసుకుంటున్నారని, ఈ మధ్యలో వినియోగదారు నష్టపోతున్నడని, ఈ పరిస్థితి యింకా కొనసాగడానికి అనుమతించబడదని కూడా మంత్రి చెప్పారు.

అనుబంధ పరిశ్రమలు పరిశోధనకు, అభివృద్ధికి ఎక్కువ శ్రద్ధ చూపాలని కూడా శ్రీ రెడ్డి కోరారు.

ఇప్పటికీ దిగుమతి చేసుకొంటున్న కొన్ని విడిభాగాల ఉత్పత్తికి పూనుకోవాలని కూడా ఆయన వాక్కిచ్చారు.

మద్రాసులో విద్యార్థులచే రైళ్ళ అటకాయింపు

మద్రాసు, జనవరి 6— ఆకాశవాణి వార్తా ప్రసారాల వేళల మార్పుకు వ్యతిరేకంగా ప్రదర్శనలు చేపడుతున్న విద్యార్థులు మద్రాసు ఆర్కోణం మార్గంలోని అంబత్తూర్ వద్ద రైళ్ళను అటకాయించారు.

లైన్‌కు అడ్డంగా ఎడుకొని రైళ్ళను ఆపి వాటిపై హిందీ వ్యతిరేక నినాదాలు వ్రాసిన అనంతరం వాటిని కదలనిచ్చారు.

మద్రాసు, బొంబాయి ఎక్స్‌ప్రెస్ శేరళ ఎక్స్‌ప్రెస్ మద్రాసు-రాయపురం ప్యాసింజర్ రైళ్లను మరొక రెండు రైళ్లను ఈ విధంగా అటకాయించారు.

ఇరాన్ రాజదంపతుల గౌరవార్థం ప్రధాని ఇందిరా గాంధి ఢిల్లీలో విందు చేశారు ఆ సందర్భంలో ప్రధానిని, ఇరాన్ రాణిని చిత్రంలో చూడవచ్చు

నాగర్‌కోయిల్ ఉపఎన్నిక

"తిరిగి దౌర్జన్య చర్యలు జరగకుండా చూడాలి"

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప, మదాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురైల అంగీకారం

మద్రాసు, జనవరి 6—

నాగర్‌కోయిల్ పార్లమెంటరీ ఉపఎన్నికలో దౌర్జన్య చర్యలను, అల్లర్లను ఏవిధంగానైనా అణచివేయాలని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి ఎన్ అన్నాదురై, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నే డిక్కడ అంగీకరించారు

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడు శ్రీ సి. అన్నాదురైని కలవనుకుని ఆయన ఆరోగ్యంగురించి వాకబుచేశారు.

నాగర్‌కోయిల్ ఉపఎన్నికలో దౌర్జన్య చర్యలను అరికట్టేవిషయమై, ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై ఒక ప్రకటన చేయవచ్చునని శ్రీ నిజలింగప్ప నేడు విమానాశ్రయం వద్ద పత్రికలవారికి తెలియజేశారు.

ఎన్నికల ప్రచారంలో దౌర్జన్యచర్యలు తీవ్రరూపం దాల్చిన ఫలితంగా శనివారం రాత్రి నాగర్‌కోయిల్‌లో ఒక డి, ఎం కె. కార్యకర్త హతులయ్యారు. నిన్న వివిధ పార్టీల ప్రతినిధులు సమావేశమై ఎన్నికల ప్రచారం శాంతియుతంగా జరగడానికి నిర్దిష్టమైన చర్యలు గైకొనాలని అంగీకరించారు.

శ్రీ నిజలింగప్ప త్రివేంద్రం నుంచి ఇక్కడకు వచ్చారు. నాగర్‌కోయిల్ నియోజక వర్గంలో తిరిగి ఎట్టి దౌర్జన్య చర్యలు అల్లర్లు జరగబోవని తాము ఆశిస్తున్నట్టు శ్రీ నిజలింగప్ప చెప్పారు.

శ్రీ కామరాజ్‌కు విజయావకాశాలు

త్రివేంద్రంనుంచి తనకు అందిన వార్తలను బట్టి, నాగర్‌కోయిల్ ఉపఎన్నికలో కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ కామరాజ్ గెలుపొందగల అవకాశాలు హెచ్చుగావున్నట్టు శ్రీ నిజలింగప్ప చెప్పారు.

శ్రీ నిజలింగప్ప తరువాత కలకత్తా బయలుదేరి వెళ్ళారు.

"శ్రీ బన్సీలాల్ మంత్రివర్గం రద్దు చేయాలి"

హరియానా గవర్నరుకు శ్రీ రావ్ బీరేంద్రసింగ్ విజ్ఞప్తి

చండీఘర్ జనవరి 6— శ్రీ బన్సీలాల్ నాయకత్వాన రాష్ట్రంలో వున్న "మైనారిటీ ప్రభుత్వాన్ని" వెంటనే రద్దుచేసి, ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటుకుగల అవకాశాలను గురించి పరిశీలించాలని విశాల హరియానా పార్టీ నాయకుడు శ్రీ రావ్ బీరేంద్ర సింగ్ నేడు రాష్ట్ర గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు,

ఇక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ. మైనారిటీ ప్రభుత్వం ఒకటి, రెండురోజులు వుంటే ఎవరైనా అర్థం చేసుకోగలరు. కాని, మెజారిటీ కొల్పోయిన తరువాత కూడా నెల రోజుల నుంచి అధికారంలో వున్నదని ఆయన చెప్పారు.

రాజదంపతులు పడవలో షికారు

ఉదయపూర్, జనవరి 6—ఇరాన్ షా ఆయన పత్నీమణి శ్రీమతి విషా బానో నిన్న తాము విడిదిచేసిన భవనంచుట్టూవున్న పిచ్చోళి సరస్సులో ఒక గంటసేపు పడవలో షికారు వెళ్ళారు.

సరస్సుచుట్టూ మూగిన వేలాది ప్రజలు రాజదంపతులపట్ల సంతోషం వ్యక్తపరచారు.

పారిస్ శాంతి చర్చలు:

అమెరికా ప్రతినిధివర్గం కొత్త నాయకుడుగా శ్రీ హెన్రీ కాబట్ లాడ్జ్

—జనవరి 20 న పదవీ స్వీకారం

న్యూయార్క్, జనవరి 6—

అమెరికాలో నిక్సన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారిస్‌లో అమెరికా వియత్నాం రాయబారివర్గం అధిపతిగా శ్రీ హెన్రీ కాబట్ లాడ్జ్ వ్యవహరిస్తారు.

ఈ విషయాన్ని నిన్న ఇక్కడ నిక్సన్ ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

శ్రీ హెన్రీకాబట్‌లాడ్జ్ ప్రస్తుతం పశ్చిమ జర్మనీలో అమెరికా రాయబారిగా వున్నారు.

లారెన్స్ ఇవాల్టు అమెరికా ప్రతినిధి వర్గం ఉపనాయకుడుగా వుంటారు. ఈయన న్యూయార్క్ వ్యాయవాది. మాజీ డిప్యూటీ అటార్నీ - జనరల్.

జనవరి 20 తర్వాత ఒక నెల రోజుల వరకు కొత్త ప్రతినిధివర్గంలో సభ్యుడుగా కొనసాగవలసిందిగా ప్రస్తుత ఉపనాయకుడు సైరస్ వ్యాన్స్‌ను శ్రీ నిక్సన్ కోరారు.

చర్చల వేగానికి భంగం కలగకుండా కొనసాగించడానికి ఇట్టి చర్య తోడ్పడగలదని శ్రీ నిక్సన్ భావించారు.

శ్రీ వ్యాన్స్ ఈ సూచనను అంగీకరించారు

ప్రస్తుత ప్రధాన ప్రతినిధి శ్రీ అవెరెల్ హారిమన్ తన పదవీ బాధ్యతలను శ్రీ లాడ్జ్‌కి జనవరి 20 వ తేదీన అప్పగిస్తారు

ఇండోనేసియాలో అమెరికా రాయబారి మార్టిన్ గ్రీన్ కూడా అమెరికా కొత్త ప్రతినిధి వర్గంలో సభ్యుడుగా వుంటారు.

ఫిలిప్ హబీబ్ అమెరికా ప్రతినిధి వర్గంలో సభ్యుడుగా పదవిని కొనసాగిస్తారు.

శ్రీ లాడ్జ్ 1963 64 లో దక్షిణ వియత్నాంలో అమెరికా రాయబారిగా పనిచేశారు.

తమ ప్రతినిధి వర్గం ప్రభుత్వానికి మాత్రమే కాక, మొత్తం అమెరికాకు కూడా ప్రాతినిధ్యం వహించగలదని, కమక వారు ప్రజల పూర్తి సహకారాన్ని పొందగలరని శ్రీ నిక్సన్ ప్రకటించారు

శ్రీ లాడ్జ్ ప్రకటన

బాన్, జనవరి 6— అమెరికా వియత్నాం ప్రతినిధివర్గం నాయకుడుగా నియమితులైన శ్రీ హెన్రీకాబట్‌లాడ్జ్ నిన్న రాత్రి ఇక్కడ మాట్లాడుతూ పారిస్ చర్చలకు వ్రగతమైన శాంతికాముకత్వం, పరిష్కారకాంక్ష పరస్పర గౌరవం అవశ్యకమన్నారు.

అన్ని ఎజెండా ప్రధాన ప్రయోజనాలను అవగాహన చేసికొని, గుర్తించడం కూడా అవసరమని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పశ్చిమ పాకిస్తాన్‌లో అరెస్టులు

ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనల సందర్భంలో

రావల్పిండి, జనవరి 6—పశ్చిమ పాకిస్తాన్ అంతటా క్రిందటివారాంతాన అశాంతి జ్వాలామాలికలు అలముకొనగా విద్యార్థులు, రాజకీయ నాయకుల సమేతంగా [illegible] మందిని అరెస్టు చేసినట్టు [illegible] వార్తలు తెలుస్తున్నవి.

లాహోర్, ముల్తాన్, హైదరాబాద్, పెషావర్‌లలో నిన్న ప్రదర్శనలు జరిగాయి.

ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎనిమిది వారాలుగా కొనసాగుతున్న ప్రతిపక్షాల ఉద్యమంలో ఇది భాగం.

అరెస్టు అయిన వారిలో విద్యార్థి నాయకుడు ఇంతియాజ్ అహ్మద్ మాలిక్, పశ్చిమ పాకిస్తాన్ అసెంబ్లీ సభ్యుడు మహ్మద్ అమీర్ హాంతా వున్నారు

ఇండియాలో ముడిఫిలిం ఉత్పత్తి కేంద్రం

నెలకొల్పాలని జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ సంకల్పం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 6—ఇండియాలో ముడిఫిలిం ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పే సంకల్పం తమకు వున్నట్టు జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్‌కు చెందిన శ్రీ డార్టి ఈక్ నేడు ప్రకటించారు.

జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ వాణిజ్య ప్రాంతీయ కార్యాలయం తాత్కాలిక అధపతిగా శ్రీ ఈక్ ప్రస్తుతం వ్యవహరిస్తున్నారు.

నేటి సాయంత్రం ఇక్కడ శ్రీ సారథి స్టూడియోస్‌లో జరిగిన ఒక ఉత్సవంలో ఆయన ప్రసంగిస్తూ, ఎగుమతి దిగుమతుల అవకాశాల పరిశీలనకు తాము తన సహచరుడు శ్రీ సైకాల్‌తో రాష్ట్రానికి వచ్చినట్టు వివరించారు.

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనడానికి తమ దేశం మిక్కిలి ఆసక్తితో వున్నట్టు ఆయన చెప్పారు.

తమ దేశం గురించి వివరిస్తూ, యుద్ధం తరువాత కాలంలో దేశ పునర్నిర్మాణానికి తమ దేశం తీవ్రంగా కృషి చేసినదని, అన్నారు. తమ ప్రజలలో ఫాసిస్టు నాజీ పాలన జ్ఞాపకాలను తొలగించడం తమకు సులభసాధ్యమైనట్టు ఆయన చెప్పారు.

తమ దేశంలో ప్రజాస్వామ్యం తమకులో వున్నదని, అయితే పశ్చిమ జర్మనీలో నాజీ పాలన తలయెత్తినదని శ్రీ ఈక్ అన్నారు.

తమ దేశంలో అరవై శాతం ఇండ్లలో టెలివిజన్ లున్నాయని, అంతే కాకుండా తమ దేశంలో ఫిలిం పరిశ్రమ బాగా అభివృద్ధి చెందినదని అన్నారు

తొలుత శ్రీ సారథి స్టూడియోస్ జనరల్ మేనేజర్ శ్రీ జి.డి. ప్రసాదరావు స్వాగతం చెప్పారు.

పరిశ్రమల మురుగు వల్ల నదీ జలాలలో కశ్మలం

నిరోధించడానికి వీలుగా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టనున్నట్టు చంద్రశేఖర్ వెల్లడి

హైదరాబాద్ జనవరి 6 —

నదీజలాలను విషపూరితమయే విధంగా కల్మషం కలిగించే సంస్థల విషయంలో చర్యలు గైకొనేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తున్న బిల్లును త్వరలో పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నట్టు కేంద్ర ఆరోగ్య శాఖమంత్రి డాక్టర్ చంద్రశేఖర్ నే డిక్కడ వెల్లడించారు

"పరిశ్రమలలోని మురుగుమ చినీటిసరఫరాలో అవాంతరాలు" అన్న అంశంపై ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ రాష్ట్రశాఖ ఏర్పాటుచేసిన గోష్ఠి కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేస్తూ గత 30 సంవత్సరాల కాలంలోను మురుగు వస్తువుల నిర్మూలన కార్యక్రమంలో పురోభివృద్ధి సాధించలేనందుకు ఆయన అసంతృప్తి వ్యక్తపరచారు.

డాక్టర్ చంద్రశేఖర్ సభకు హాజరు కాలేనందున ఆయన పరోక్షంలో కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖలోని ఉప సలహాదారు శ్రీ దొరైరాజు మంత్రి పఠనంగాన్ని చదివారు.

ఆరోగ్య ఇంజనీరింగ్ డివిజన్ చైర్మన్ ప్రొఫెసర్ భాలేల్కర్ గోష్ఠికి అధ్యక్షత వహిస్తూ, నదులలోనికి వదలిపెట్టబడుతున్న లక్షలాది గ్యాలన్ల మురుగువల్ల నీటి సరఫరాకు అవాంతరాలు ఏర్పడుతున్నాయని చెప్పారు. పెట్రోలియం ఉత్పత్తులలో విడుదగు ఎంత కొద్దిగా మంచినీటితో కలసినప్పటికి ఆ నీరు త్రాగినవారికి పది సంవత్సరాలలో పలేశేనర్ లేదా తత్సంబంధమైన వ్యాధులు రావడం ఖాయమని ఆయన అన్నాడు.

ఈ విషయంలో శాస్త్రవేత్త, ఇంజనీర్, పారిశ్రామికవేత్త, ఆరోగ్య పరిపాలకుడు అందరు కలసి సహకారంతో పనిచేయాలని డాక్టర్ చంద్రశేఖర్ తమ ప్రసంగంలో అన్నారు. నదీజలాలలో కల్మషం సమస్యను పరిష్కరించడంలో నగరంలోని సింథటిక్ డ్రగ్స్ కంపెనీ చేసిన కృషిని ఆయన ప్రశంసించారు.

నదీజలాల కల్మషాన్ని నివారించడం, నదీజలాలలోనికి పరిశ్రమల మురుగును ప్రవేశపెట్టకుండా నిషేధించడంవల్ల సాధ్యంకాదు. అట్టి ప్రవృత్తి విస్తరించాలని పరిశ్రమల వారికి బోధపరచినందువల్ల సాధ్యమవుతుందని ఆయన సూచించారు.

నదీజలాలు కల్మషం కాకుండా చేసేందుకు ఒక చిన్న, చౌక ఎద్దుల కార్యక్రమం 30 సంవత్సరాల క్రితం నెల్లూరు జిల్లాలో ప్రారంభింపబడింది. 15 సంవత్సరాల క్రితం దీనికి సంబంధించిన ఒక ఫ్యాక్టరీ గుంతకల్ వద్ద స్థాపించడం జరిగింది. అయితే దేశంలో అవసరమైన ప్రతిచోట ఇట్టి ఫ్యాక్టరీల నిర్మాణం ఇంతవరకు జరగలేదని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

గ్రామాలలో పరిశుభ్రత పెంపొందించవలసిన అవసరం గురించి కూడా ఆయన చెప్పారు.

పారిశ్రామికీకరణ జరిగే కొలది నదీజలాలలో పరిశ్రమల మురుగు కలవడం పెద్ద సమస్యగా పరిణమిస్తున్నప్పటికీ దానివి గురించి ఎవరూ పట్టించుకోనడం లేదని ప్రొఫెసర్ భాలేల్కర్ అన్నారు.

ఈ సమస్య పరిష్కారానికి పారిశ్రామిక వేత్తలే ముఖ్యంగా పోరాడాలని ఆయన అన్నారు.

జంషెడ్పూర్‌లో ఇరాన్ షాకు అఖండ స్వాగతం

జంషెడ్పూర్, జనవరి 6—ఉదయపూర్ నుంచి ఇక్కడకు వచ్చిన ఇరాన్ రాజదంపతులకు ఘనస్వాగతం లభించింది.

కేంద్ర యాత్రాభివృద్ధి మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ వారి వెంట వున్నారు.

అతిథులకు సోనారి విమానాశ్రయం వద్ద బీహార్ గవర్నర్ సలహాదారు శ్రీ ఎం.ఎస్. రావు, జె.ఆర్.డి. టాటా, ఆయన సతీమణి స్వాగతం చెప్పారు.

అనంతరం శ్రీ టాటా ప్రభుత్వోద్యోగులను, తమ కంపెనీ అధికారులను ఇరాన్ షాకు పరిచయం చేశారు.

విమానాశ్రయంవద్ద వేలాది ప్రజలు ఆయనకు స్వాగతం చెప్పారు.

రాజదంపతులు తాము విడిదిచేసే డైరెక్టర్ భవనానికి కారులో వెళ్ళారు.

వారి కారు వెళ్లేమార్గం అర్చీలతో అలంకరించారు. పదివేల మంది బాలబాలికలు దారి కిరువైపుల ఇరాన్, ఇండియా పతాకాలను పట్టుకుని నిలిచారు.

1969 జనవరి 7 మంగళవారం
శ్రీ కీలకనామ సంవత్సర పుష్య బహుళ చవితి
తిథి: పూర్తి నక్షత్రం: ఉ॥ 7–27
వర్జ్యం: రా॥ 8–19 నుంచి 10–02 వరకు

* * *

1969 జనవరి 8 బుధవారం
శ్రీ కీలకనామ సంవత్సర పుష్య బహుళ చవితి
తిథి: ఉ॥ 6–59 మఘ: ఉ॥ 9–12
వర్జ్యం: సా॥ 5–38 నుంచి 7–19 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

కామన్వెల్త్ మహాసభ

ఎన్ని సమస్యలెదురైనా, అన్నిటిని తట్టుకుని విజయవంతంగా కొనసాగుతున్న అంతర్జాతీయ సంస్థలలో కామన్వెల్త్ ఒకటి అదివరకు కేవలం కొన్ని శ్వేతజాతి దేశాలకే పరిమితమైన ఈ సంస్థ ద్వితీయ ప్రపంచ యుద్ధం తర్వాత, ముఖ్యంగా 1947 నుంచి అన్నిజాతుల దేశాలకు విస్తరించింది. బ్రిటిష్ వలసలు ఒక్కొక్కటే స్వతంత్రమవుతున్న కొద్దీ దాని సభ్యత్వం పెరుగుతున్నది ఇప్పుడు దానిలో శ్వేతేతర దేశాలదే అధికసంఖ్య

నిజానికి, కామన్వెల్త్‌కు ఒక నిర్దిష్ట ప్రణాళిక అంటూ ఏమీలేదు స్థూలమైన ఆశయాలు మాత్రమే వున్నాయి దేని అంతరంగిక, విదేశాంగ విధానాలు దానివి; దేని ఆర్థిక వ్యవస్థ దానిది అయినా, కొన్నికొన్ని విషయాలలో రాజకీయంగా, ఆర్థికంగా అవి పరస్పరం సహకరించడం, సంప్రతించడం జరుగుతున్నది ఇందులో కొన్ని దేశాలు అభివృద్ధి చెందినవి వున్నాయి కాని, అధికసంఖ్యాక దేశాలు వెనుకబడివున్నాయి కామన్వెల్త్‌లో సభ్యత్వం కారణంగా అభివృద్ధి చెందిన దేశాలు వెనుకబడిన వాటికి వ్యాపార విషయంలోను, ఆర్థిక సహాయం విషయంలోను ఎక్కువ సహాయం చేయవలసిన బాధ్యతను ఉదారంగా నిర్వర్తిస్తున్నాయి కామన్వెల్త్‌లో సభ్యత్వం లేకపోయినా అట్టి సహాయం అందడానికి అవరోధం వుండకపోవచ్చు అయినా, సభ్యత్వం వల్ల ఏ దేశానికి శుభలేగ్గే నష్టం లేదు ఏ దేశపు స్వతంత్ర విధానాలకు ఆటంకం లేదు ఇందువల్లనే కామన్వెల్త్ ఒడుదుడుకు లన్నిటిని తట్టుకుని కొనసాగుతున్నది. కామన్వెల్త్ నుంచి నిష్క్రమించాలని చాలమంది అప్పుడప్పుడు వొత్తిడి చేస్తున్నప్పటికి ఇండియా తన సభ్యత్వాన్ని కొనసాగించడానికి ఇదే కారణం.

కామన్వెల్త్ ప్రధానుల సభకు వెడుతూ మొన్న ప్రధాని ఇందిరా గాంధి కామన్వెల్త్‌ను గురించి నిరాశపడదగినదేమీ లేదని చెప్పడం కూడా ఇందుకే. ఒకరి అభిప్రాయాలను, అనుభవాలను మరొకరు తెలుసుకొనడానికి ఉపకరించే వేదికగా కామన్వెల్త్‌ను ఆమె వర్ణించారు ఇంతే కాకుండా, ముఖ్యమైన ప్రపంచ సమస్యలపై కామన్వెల్త్ ఏకగ్రీవంగా వెలిబుచ్చే అభిప్రాయాలకు ఒక విలువ కలగడం కూడా జరుగుతున్నది.

ఉదాహరణకు రేపు జరుగనున్న కామన్వెల్త్ మహాసభ సందర్భంలో రొడీషియా సమస్య చర్చకు రాగలదని తెలుస్తున్నది రొడీషియా ప్రధానంగా బ్రిటన్ సమస్య. ఇందులో మిగిలిన కామన్వెల్త్ దేశాలకు సంబంధం లేదు అయినప్పటికి అక్కడ శ్వేతజాతి అల్పసంఖ్యాక ప్రభుత్వం ఏకపక్షంగా స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకుని అధికసంఖ్యాకులైన ఆఫ్రికన్‌లకు ఎట్టి హక్కులు లేకుండా చేయడంతో అది ప్రపంచ సమస్యే అయింది రొడీషియాను ఇంకా తన వలసదేశంగానే బ్రిటన్ పరిగణిస్తున్నప్పటికి, శ్వేతజాతి ఏకపక్ష స్వాతంత్ర్య ప్రకటనను అంత మొదించడానికి అది ఎట్టి కఠినచర్యను ఇంతవరకు తీసుకోలేదు. ఏవో రాజీబేరాలు చేయడం తప్పితే, బలప్రయోగం ద్వారా రొడీషియన్ శ్వేతజాతి ప్రభుత్వాన్ని లొంగదీయడానికి అది వైముఖ్యం చూపుతున్నది ఈ సమస్య పరిష్కారానికి సరియైన చర్యలు తీసుకునేట్టు బ్రిటన్‌పై నైతికమైన ఒత్తిడి తీసుకురాగలిగితే రేపటి కామన్వెల్త్ మహాసభ సార్థకమైనట్టే.

శుక్రగ్రహానికి

అమెరికా దృష్టి చంద్రగోళం వైపు, కాగా రష్యా దృష్టి సౌరగ్రహాల దిశగా పోతున్నది.

చంద్రగోళంలో మానవులను దింపే కార్యక్రమానికి అంటె, సుదూర గ్రహాల పరిశోధనకు రష్యా ఎక్కువ ప్రాముఖ్య మిస్తున్నదని ఇటీవల బ్రిటిష్ జగోళ శాస్త్రవేత్త సర్ బెర్నార్డ్ లోవెల్ చెప్పారు మొన్న రష్యా ప్రయోగించిన వీనస్–5 రోదసీ నౌక ఈ విషయాన్ని ధ్రువపరుస్తున్నట్టే భావించవచ్చు.

సూర్యుని, చంద్రుని తరవాత ఆకాశంలో కంటికి కనిపించే గోళాలలో ప్రకాశవంతమైనది శుక్రుడే. భూమినుంచి సూర్యుని దిశగా బయలుదేరితే మొదటగా తగిలేదికూడా శుక్రుడే దాన్ని భూమినుంచి పూర్తిగా పరిశోధించడానికి చేసిన ప్రయత్నాలు చాలవరకు విఫలమైనాయి శుక్రగ్రహాన్ని మేఘావలి ఆవరించి వున్న ఒక పొర ఇందుకు కారణం

ఆ మేఘావరణాన్ని ఛేదించుకుని వెడితే శుక్రగ్రహానికి సంబంధించినవే కాక, సౌరకుటుంబానికి చెందిన అనేక రహస్యాలు బయటపడవచ్చు. రష్యా 1966లో పంపిన వీనస్–3 శుక్రగ్రహంలో పడి పేలిపోయింది కాని 1967 అక్టోబరులో వీనస్–4 రోదసీ నౌకను మాత్రం సురక్షితంగా దింపడంలో రష్యా కృతకృత్యమైంది. అక్కడి వాతావరణంలో బొగ్గుపులుసు వాయువు అధికమని, ప్రాణులు లేవని, వుంటే అతి ప్రాథమికమైన ఏకకణ జీవులుండవచ్చునని వీనస్–4 వల్ల తెలియవచ్చిందట. ఇంకా అధిక సమాచారాన్ని సేకరించడానికే రష్యా ఇప్పుడు వీనస్–5 రోదసీ నౌకను ప్రయోగించింది.

అమెరికా వచ్చే ఆగస్టు నాటికే చంద్రునిలో మానవులను దింపడానికి సన్నాహాలు చేస్తున్నది అయితే, ఈ ఘన గౌరవాన్ని రష్యా అమెరికాకు వదలిపెడుతుందా అని అనుమానం కలగక తప్పదు అనేక రోదసీ ప్రయోగాలను మొదటిసారిగా సాధించిన ఘనతను రష్యా సంపాదించింది. కాగా చంద్రునిలోనికి మానవ యాత్రను మాత్రం అది వదలిపెడుతుందా? అమెరికా కంటె ముందుగానో, వెనుకగానో అది కూడా చంద్రగోళం లోనికి మానవులను పంపవచ్చు

లేదా, బ్రిటిష్ శాస్త్రవేత్త భావిస్తున్నట్టు చంద్రుని వదలిపెట్టి దూర గ్రహాల పరిశోధనకు రష్యా తన శక్తిని కేంద్రీకరిస్తున్న మాటే నిజమైతే, రష్యా, అమెరికాలు ఖగోళ పరిశోధనలలో చెరొక రంగాన్ని పంచుకున్నట్టు అవుతుంది ఒకే రంగంలో పోటీలు పడి అమూల్యకాలాన్ని, ధనాన్ని వ్యయంచేయడం కంటె ఒకరి పరిశోధనకు సహాయకారిగా మరొకరు కృషిచేయడం మెచ్చదగినదే కాదా?

ఎన్నికల కొట్లాటలు

ఎన్నికల సమయంలో ఉద్రేకాలు హెచ్చడం సహజమే అందులో నాగర్‌కోయిల్ వంటి నియోజక వర్గంలో ముఖ్యమైన ఉపఎన్నిక జరుగనుండగా ఉద్రేకాలు మరికొంత హెచ్చు స్థాయికి పెరగడం కూడా సహజమే

కాని, ఆ ఉద్రేకాలు మితిమీరి కొట్లాటల వరకు పోవడం, ఒక పార్టీ కార్యకర్త నిహతుడు కావడం, మరి ఇద్దరు క్షతగాత్రులు కావడం ఎంతైనా శోచనీయం.

హత్యకు గురిఅయిన వ్యక్తి, కత్తిపోట్లకు లోనైనవారు తమిళనాడులో అధికారపక్షమైన డి ఎం కె కు చెందినవారని తెలుస్తున్నది. కొన్ని రోజులుగా అక్కడ ఉద్రేకపూరిత వాతావరణంలో ఎన్నికల ప్రచారం జరుగుతున్నది. నాగర్‌కోయిల్ పార్లమెంటరీ నియోజకవర్గం ఉపఎన్నికలో కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు, మద్రాసు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ పోటీ చేస్తూండడంతో దానికి ఎక్కడలేని ప్రాధాన్యం వచ్చింది. నిజానికి ఆయన పట్ల వ్యక్తిగత గౌరవంతోనైనా మిగిలిన పార్టీలు పోటీ చేయకుండా వుండవలసింది. కాని, ఆయనను ఓడించడానికి మిగిలిన పార్టీలు కంకణం కట్టుకున్నాయి నాగర్‌కోయిల్‌ను ప్రతిష్ఠాస్థానంగా భావించి తమతమ అభ్యర్థులను నిలబెట్టాయి.

ఇందులో తప్పుపట్టవలసిన దేమీ లేదు కాని, ఇటు కాంగ్రెసు, అటు డి ఎం. కె., తదితర రాజకీయపక్షాలు కూడా ఉద్రేకాలకు లోనై దౌర్జన్యకాండ వరకు పోవడం విచారకరం. మొన్నటి హత్యతో తమకు సంబంధం లేదని కాంగ్రెసువాదులు చెబుతున్నారు. బాధ్యత ఎవరిదైనా, అది అన్ని పార్టీలు సిగ్గుతో తలవంచుకోవలసిన దుస్సంఘటన. కాంగ్రెసు, డి ఎం. కె. మిగిలిన పార్టీల నాయకులు తమతమ అనుచరులకు దౌర్జన్య పూరిత ప్రచారాన్ని విడనాడవలసిందని ఒక వంక ఉద్బోధ చేస్తుండగానే ఈ సంఘటన జరగడం మరింత శోచనీయం.

చైనాతో తిరిగి చెలిమి సాధ్యమా?

ఇండియాను ఎదుర్కొంటున్న ముఖ్య సమస్య చైనా, పాకిస్తాన్‌లతో సంబంధాలు. మరి, ఇండియా విధానాలను వాటి విషయంలో ఎంతవరకు సమన్వయం చేసుకొనవచ్చునన్నదే ప్రశ్న. అంతర్జాతీయ రంగంలో వచ్చినమార్పులకు అనుగుణంగా చైనాపట్ల ఇండియా వైఖరి వుండాలన్న భావన మన పరిపాలనా వ్యవస్థలోని కొందరికి వుంది.

అంటే చైనాతో తిరిగి సత్సంబంధాలు ఏర్పాటు చేసుకొనడానికి అవకాశం వుంటే దాన్ని కోల్పోరాదని వీరి వుద్దేశం. చైనాతో సంబంధాలు మెరుగుకావడాన్ని తప్పక ఆహ్వానించవలసిందే, చైనాతో ఉద్రిక్త పరిస్థితి తగ్గి, దానితో స్నేహపూర్వక సంబంధాలు ఏర్పడడం వల్ల ఇండియాకు వెనుకటి బాటు కలుగుతుంది. అందువల్ల, పాకిస్తాన్‌తో సంబంధాలు కూడా సరైన దారిలో పడతాయి. రక్షణ వ్యయం తగ్గించడానికి అవకాశం ఏర్పడుతుంది.

చైనాతో సంబంధాల అభివృద్ధి తప్పక ఇండియా ప్రయోజనాలకు అనుగుణంగా వుంటుంది. అయితే, ఇది చైనా ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుందా? అన్న విషయాన్ని గురించి ఎవ్వరూ ఆలోచించలేదు. పీకింగ్‌లో కాని, ఇతర కమ్యూనిస్టు దేశాలలోకాని వుంటున్న భారతీయ ప్రతినిధులకు అక్కడ వున్న ప్రత్యేక వ్యవస్థలలో ఆ నాయకులు ఏమి అనుకుంటున్నదీ తెలుసుకొనడం చాలా కష్టం. పీకింగ్‌లోని భారతీయ ప్రతినిధి గ్రహించిన దాన్నిబట్టి ఇండియా పట్ల చైనా విద్రోహ వైఖరిలో కొంచెం కూడా మార్పువచ్చిన దృష్టాంతం లేదు. తన సైనిక బలాధిక్యతవల్ల చైనా ఇండియా తనవని చెబుతున్న పెద్ద పెద్ద భూభాగాలను ఆక్రమించుకు కూర్చున్నది. భారతీయ సైన్యంపై చైనా దెబ్బతీసింది చైనా ఆక్రమించుకున్న భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలని మన పార్లమెంటు శపథం చేసింది. ఇవన్నీ మరిచిపోయినా, జవహర్‌లాలే నెహ్రూ ఒకప్పుడు అన్న మాటలలో గడ్డి పరక అయినా మొలవని వర్ర భూములని వాటిని చైనాకే వదలిపేసినా - అసలు ఆ భూభాగాలను ఇండియా అధ్యాతన భావికో పునరాక్రమించుకోగలదన్న వుద్దేశం ఎవ్వరికీ లేదనుకోండి–ఇండియా ఏ ముఖంపెట్టుకొని చైనాతో తిరిగి చర్చలు జరుపుతుంది? గెరిలా యుద్ధంలో చైనా ఇప్పటికి నాగమిజో విద్రోహులకు చురుకుగా శిక్షణనిస్తున్నది. పాకిస్తాన్‌కు టాంకులను, విమానాలను చైనాసరఫరా చేస్తున్నది. సరిహద్దులలో అది ఎడతెగని ఉద్రిక్తతను సృష్టిస్తున్నది. ఆ ప్రాంతంలోని మన పౌనులను నాధులాడేను, ఇతర ప్రాంతాలలోను సమావేశం కావివ్వకుండా చేస్తున్నది.

అవివేకం

అయితే, 1962లో ఇండియాపై చైనా దాడిచేయడానికి దాన్ని ప్రేరేపించిన వాస్తవ విషయాలను మనం గమనించడం లేదు. చైనా దాడి చేసింది కొన్ని భూభాగాలను ఆక్రమించు కొనడానికా? తనకు రావలసిన ఏడు వందల గొర్రెలు, ఆడబర్రెలు ఇండియా అపహరించిందని ఇప్పటికీ వాదించే చైనా కిందటి సంవత్సరం భారతీయ సైనికులు తనకు కలిగించిన నష్టానికి ప్రతీకారం తీర్చుకోకుండా వూరుకుంటుందని భావించలేము. చైనాలో హృదయ పరివర్తన సూచన లేకుండా దానితో చర్చలకు మనం ముందుగా చొరవ చూపించాలని తరచుగా మన వాయకులు అంటూ వుండడంవల్ల మన రక్షణ కృషి సడలే ప్రమాదం వుంది.

పాకిస్తాన్ నుంచి వచ్చే వార్తలు కూడా అంత ప్రోత్సాహకరంగా లేవు అంతరంగిక సంక్షోభం ఏర్పడినందున అయూబ్ ఖాన్ విదేశరంగంలో ఏమీ చేయలేని స్థితిలో వున్నాడు! కాని, అధికారంలో అయూబ్ వున్నా, మరొకడువున్నా పాకిస్తాన్‌తో సంబంధాలు మెరుగుపడ్డే అవకాశాలు లేగడ కంటె మెరుగుగా ఏమీలేవు. కాశ్మీర్ సమస్య మాత్రమే కాక, తనకు ఆసక్తిగల ఇతర సమస్యలను కూడా ఇండియాతో చర్చల సందర్భంలో పాకిస్తాన్ తీసుకువస్తున్నది. తాష్కెంట్ సుద్భావానికి పట్టుబడివున్న ఇండియా ఇందుకు అంగీకరించక తప్పడంలేదు. కాని, ఇండియాకు ఆసక్తి వున్న సమస్యలపై చర్చలు జరపడానికి మాత్రం పాకిస్తాన్ సమేమిరా అంగీకరించడం లేదు. ఇప్పటి పరిస్థితి అది.

రాజాజీ వింత సూచన

ఇండో-పాక్ సంబంధాల విషయంలో రాజాజీ, జయప్రకాశ్ నారాయణ్‌లు రెండు సూచనలు చేశారు. కాశ్మీర్ సమస్య షేక్ అబ్దుల్లా, ఢిల్లీమధ్య పరిష్కారం కావాలని ఇద్దరు కూడా 1965 నాటి ఇండో-పాక్ సంఘర్షణ తరువాత అన్నారు. కాని, పదేళ్ళ పాటు కాశ్మీరును సమష్టిగా పరిపాలించవలసిందిగా బ్రిటన్, రష్యా, అమెరికాలను ఇండియా అభ్యర్థించాలని, పదేళ్ళ తరువాత కాశ్మీర్ ప్రజలు తమ భవిష్యత్తును నిర్ణయించుకునే అవకాశం కల్పించాలని ఇప్పుడు రాజాజీ సూచిస్తున్నాడు. కొంత కాలం క్రితం సర్ ఓవెన్ డిక్సన్ కూడా ఇదే సూచించాడు. ఆయన ప్లెబిసైట్‌ను కాశ్మీర్ లోయకే పరిమితం చేయాలన్నాడు. దురదృష్టవశాత్తు, ఇటీవల శ్రీనగర్‌లో జాన్ సమావేశపరచిన ప్రజా సదస్సులో వ్యక్తం చేయబడిన అభిప్రాయాల దృష్ట్యా తన వైఖరిని గురించి షేక్ అబ్దుల్లా పునరాలోచన చేస్తున్న సమయంలోనే ఈ సూచనలు వచ్చాయి.

అయూబ్‌ఖాన్ చేసిన నిర్యుద్ధ సంధి ప్రతిపాదనకు సముఖంగా సమాధానమివ్వనందుకు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రధానిని తప్పు పడుతున్నారు.

ఇండియా నిర్యుద్ధ సంధికి ఒప్పుకుంటే పాకిస్తాన్ సంతోషిస్తుందని, అయితే రెండు దేశాల మధ్యగల వివాదాలను ఎలా పరిష్కరించాలన్న విషయమై జాన్ చెప్పే పద్ధతిపై ఒక ఒప్పందానికి ఇండియా అంగీకరిస్తేనే నిర్యుద్ధ సంధికి జాన్ సమ్మతించగలమని అయూబ్ అన్నట్టు వార్తలు వచ్చాయి.

అయూబ్ ప్రకటనలో జయప్రకాశ్‌కు ఏదో కొత్త విషయం కనిపిస్తున్నది. నిర్యుద్ధ సంధికి ముందుగా కాశ్మీర్ సమస్యా పరిష్కారం జరగాలని అయూబ్ లొగడ షరతులు పెడుతుండేవాడివి. ఇప్పుడు అలాంటి షరతులేవీ కాబట్టి ఈ ప్రతిపాదనకు ఇండియా అంగీకరించాలని శ్రీ జయప్రకాశ్ వాదం. అయూబ్‌ఖాన్ ప్రకటన పట్ల అయన అభ్యాభావాన్ని ప్రదర్శించడం లేదా? అన్న సందేహం ఎవరికైనా కలుగుతుంది. ప్రత్యక్ష సంభాషణలు విఫలమైతే, మధ్యవర్తిత్వం ద్వారానో, పరిష్కార మార్గత్వం ద్వారానో వివాదాలు పరిష్కరించుకొనడం సాధ్యమౌతుంది. అనేక సందర్భాలలోగా పాకిస్తాన్ కోరుతున్నదిదే. అన్ని వివాదాలు అంతిమదశలో పరిష్కార మార్గత్వం ద్వారా పరిష్కారంకావాలనిపాకిస్తాన్ కోరుతోంది. మరి, కాశ్మీర్ సమస్యను కూడా మధ్యవర్తిత్వానికి నివేదించాలని శ్రీ జయప్రకాశ్ అభిమతమా? ఇండియా పట్ల అయూబ్ వైఖరిలో మార్పు వచ్చివుంటే అయన ప్రత్యర్థులు ఈ పాటికి అయనను ఒక ఆట ఆడించి వుండేవారే!

పాకిస్తాన్‌తో మిత్రత్వ పునరుద్ధరణనుగురించిన ప్రతిపాదనలు మధ్య మధ్య ఇండియాలోనే వినిపిస్తూ వుంటాయి. దానితో పరిష్కారమైనవనుకున్న సమస్యలు తిరిగి తలయెత్తుతాయి. రాజాజీ, జయప్రకాశ్‌ల వుద్దేశం పాకిస్తాన్‌తో మన సంబంధాలు మెరుగుకావాడంలనమే నిసడంలో సందేహంలేదు. పాకిస్తాన్‌లోని పెక్కుమంది వ్యక్తులు ఇండియాతో తమ దేశం సత్సంబంధాలు కలిగి వుండాలని కోరుతున్నట్టు, అయితే సైనిక పరిపాలనవల్ల ఆ విషయాన్ని బాహాటంగా అనలేకపోతున్నట్టు ఇటీవల పాకిస్తాన్‌ను సందర్శించిన మన నాయకులు చాలామంది గ్రహించారు. కాని, ఇప్పుడు అయూబ్ పాలనకు వ్యతిరేకంగా పాకిస్తాన్‌లో పెద్ద పెట్టున ప్రదర్శనలు జరుగుతున్నాయి. కాని, ఇండియాతో సంబంధాలు యథాస్థితికి రావాలని ఒక్కరుకూడా నాలుక తారికూడా అనలేదు. కాగా, పాకిస్తాన్‌తో కాని, చైనాతోకాని సంబంధాల అభివృద్ధికి అడ్డుదారి అంటూ లేదు.

విదేశాంగనీతిలో మార్పు

ప్రస్తుతం ఇండియావిదేశాంగవిధానం పొందుతున్న మార్పు ఇక్కడి కాంగ్రెసువాదులకు ఆందోళన కలిగిస్తున్నది. ప్రధాని ప్రధాన సలహాదారులను చూచినా, విదేశాలకు వంపబడుతున్న మన రాయబారులను చూచినా మన విదేశాంగ విధానం సోవియెట్ యూనియన్‌వైపు మొగుతున్నట్టు దీని భావిస్తున్నారు. ఈ ప్రయత్నం కొంతకాలంగా జరుగుతున్నది.

రష్యాతో స్నేహం ఇండియాకు ముఖ్యమే. కాని, అదే సమయంలో అమెరికాతో మన సంబంధాలు దెబ్బతినడం వాంఛనీయమా? అన్న ప్రశ్న వుంది. ప్రయివేటు సంభాషణలలో శ్రీమతి ఇందిరా గాంధి అమెరికాను విమర్శిస్తున్నట్టు చాలా మంది గమనిస్తున్నారు.

రూపాయి విలువ తగ్గింపు విషయంలో అమెరికా తనను పెడదారిని ఎట్టించినట్టు శ్రీమతి గాంధి భావిస్తున్నారు. ఇండియాకు అమెరికా నుంచి రావలసిన సహాయం రావడంలేదని కూడా ఆమె భావిస్తున్నారు. అయితే, ఇవి అమెరికాపై బాహాటంగా ఆసంతృప్తిని కలిగించే కారణాలే. అసలు ప్రశ్న ఏమంటే రష్యాతో స్నేహ సంబంధాలు ఎలా అవసరమో అమెరికాతో కూడా స్నేహం మన దీర్ఘకాలిక ప్రయోజనాలకు తోడ్పడుతుంది. ఏ దేశంపైనైనా మనం హెచ్చుగా ఆధారపడితే మనం వాటి తీవ్రమైన ఒత్తిడులకు లొనుకావలసి వస్తుంది.

"ఆంధ్రజ్యోతి"
ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి

కామన్వెల్త్ ప్రధానులు

(1 వ పేజీ తరువాయి)

రావచ్చునని శ్రీమతి గాంధి సమాధానం చెప్పారు.

అధ్యతనధారిలో కాషుష్వేల్ నుంచి వైదొలగే ఉద్దేశం ఇండియాకులేదని ఒక సంస్థ తన సభ్యులకు ప్రయోజనకరంగా వున్నప్పుడు దాన్ని పటిష్టం చేయడమో, కొనసాగించడమో జరగాలని ప్రధాని శ్రీమతి గాంధి చేసిన ప్రకటన కామన్వెల్త్ చర్చలకు కొత్త బిగువును చేకూర్చగలదని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ సేనానాయకే లండన్ ఆగమనం

లండన్, జనవరి 6—

సింహళ ప్రధాని డడ్లీ సేనానాయకే మంగళవారంనాడు ఇక్కడ ప్రారంభం కానున్న కామన్వెల్త్ నాయకుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం విన్న రాత్రి ఇక్కడికి వచ్చారు.

1952 లో జరిగిన కామన్వెల్త్ శిఖరాగ్ర సమావేశానికి హాజరైన నాయకులు ఈయన ఒక్కరే. కావున ఈయన కామన్వెల్త్ సభకు పెద్ద.

ఇండో-సిలన్ సమస్య

కరాచీ, జనవరి 6— సింహళ ప్రధాని శ్రీ డడ్లీ సేనానాయకే కామన్వెల్త్ సభలో పాల్గొనడానికి లండన్ వెడుతూ విన్న కొంచెం సేపు ఆగారు.

రొడీషియా సమస్య ప్రధాన చర్చనీయాంశం కాగలదని ఆయన విమానాశ్రయంలో విలేకరులకు చెప్పారు.

ఇండో-సిలన్ కచ్చాతీవు సమస్యను తాను ప్రస్తావించబోనని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ సేనానాయకే చెప్పారు. ఆ సమస్యను తమకుతాము పరిష్కరించుకొనడానికి ఇండియా, సింహళం ప్రయత్నిస్తున్నవని ఆయన అన్నారు.

పాకిస్తాన్ విదేశాంగమంత్రి ప్రకటన

లండన్, జనవరి 6—

కామన్వెల్త్ నాయకుల సమావేశంలో తమ దేశానికి ప్రాతినిధ్యం వహించడానికి పాకిస్తాన్ విదేశాంగమంత్రి అర్షద్ హుస్సేన్ విన్న రాత్రి ఇక్కడికి వచ్చారు.

ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఈ సమావేశంలో పాల్గొనాలని ఎంతగానో ఉవ్విళ్ళూరారని, కాని విద్యార్థుల ఆందోళనల, ఎన్నికల ప్రచారం ప్రారంభమైనందువల్ల పాకిస్తాన్‌లో వుండడం మరింత అవశ్యకమైనదిగా ఆయన భావించారని అర్షద్ హుస్సేన్ ప్రకటించారు.

పాకిస్తాన్ ఆర్థికాభివృద్ధి ప్రపంచ శాంతి సమస్యలపై ఇష్టాగోష్ఠి చర్చలు జరపాలని తాము అభిలషిస్తున్నట్టు ఆయన తెలిపారు.

కాన్ఫరెన్స్‌హాలు వెలుపల బ్రిటిష్ నాయకులతో వలస సమస్యలపై చర్చలు జరపాలని తాము వాంఛిస్తున్నట్టు ఆయన తెలిపారు.

బ్రిటన్ వలస విజయాలను పదిలించాలని తాము ఒత్తిడి చేయబోవడం లేదని ఆయన అన్నారు.

హరప్పన్ నాగరికతకు ముందు విలసిల్లిన సంస్కృతి అవశేషాలు

జైపూరు, జనవరి 6— రాజస్థాన్‌లోని భిల్వారా జిల్లాకు చెందిన బగోర్ ప్రాంతంలో హరప్పన్ నాగరికతకు పూర్వం విలసిల్లిన రెండు దశలుగల రాతియుగ సంస్కృతి అవశేషాలు బయల్పడినట్టు ఒక సంయుక్త పరిశోధనలో వెల్లడైనది.

డక్కన్ కాలేజి, పూనా పోస్టు గ్రాడ్యుయేట్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్, రాజస్థాన్ పురాతత్వశాఖ సంయుక్తంగా త్రవ్వకాలు జరిపాయి. అహారాన్ని సేకరించడానికి, ఉత్పత్తి చేయడానికి మానవుడు ఉపయోగించిన గొడ్డళ్ళు, కొడవళ్ళు వంటి సాధనాలు వెలుగులోకివచ్చాయి.

హైడల్‌బర్గ్ యూనివర్సిటీ సుదాసియన్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ ఎం. ఎస్. వెష్నిక్ సహకారంతో డాక్టర్ పి. ఎం. మిశ్రా, శ్రీ విజయ్‌కుమార్‌లు ఈ పరిశోధన నిర్వహించారు.

రాజస్థాన్ పురాతత్వ శాఖకు చెందిన డాక్టర్ సత్యప్రకాశ్ యు. ఎస్. ద. విలేకరితో మాట్లాడుతూ, ఈ పనిముట్లు తినడానికి తిండిని చేజూర్చుకొనడానికి, ఎయారు చేసుకొనడానికి మానవుడు సామర్థ్యాన్ని సంపాదించిన యుగానికి చెందినట్టివని, అది హరప్పన్ నాగరికత కంటె చాల ప్రాచీనమైనదని తెలిపారు.

ఆ యుగంనాటి ఒక పెద్ద సమాధి కూడా కనిపించింది. భౌతిక దేహాన్ని ఇంచుమించు తూర్పు, పడమర దిక్కులలో ఎత్తిమాటికి తల వుండేట్టుగా వుంచారు. వెన్నుపూస, పొత్తికడుపు చుట్టూ వుండే అస్థిపంజరం, లైట్ ఫిబుల్స్ మినహాగా తక్కిన అన్ని ఎముకలు వున్నాయి.

పురాతత్వవరకు దెబ్బతిన్నది. చిరకాలంగా పుస్తకరిలాల దరువు అందుకు కారణం కావచ్చు.

వరుసగా ఎనిమిది గదులు కూడా కనిపించాయి. నగిషీ చేయని రాళ్ళు, గులకరాళ్ళు వరదుడ్డాయి. గదినేల గట్టిగా వుండడానికి తరచుగా రాళ్ళు చక్కగా జతపరచబడ్డాయి. అయితే ఏ గదిలోకి పూర్తిగా వెలుతురు ప్రసరించదు. ఇంతవుల ఎముకలు, దంతాలు, పెక్కు సుత్తులు, రోళ్ళు ఈ గదులలో దొరికాయి.

ఏ గదిలోను బొగ్గుగాని, బూడిదగాని కనిపించలేదు. నల్లబారిన అంచులగల ఇటుకలున్న సూదనలు కూడా కానరాలేదు. కాబట్టి బొయ్యి వుందనడానికి అవకాశాలు కనిపించడంలేదు. ఎహూకా కొన్ని ఆచారక్రియలకు దాన్ని ఉపయోగించి వుండవచ్చు.

వర్తుల స్తంభాకారపు పాత్ర, రాతి పనిముట్లు దాచిన ఒక, ఇనుకలో పెట్టిన రాతి పనిముట్లుగల వగిలిన ఒక పాత్ర అడుగుభాగం మున్నగునవి కూడా దొరికాయి.

డాక్టర్ శ్రీమతి డి. ఆర్. షా పరిశీలించగా దొరికిన అవశేషాలపై ప్రాథమిక పరిశీలన జరిపారు. అన్ని ఎముకలు దున్నలు, ఎద్దులవి, నక్కలు వగైరా వన్య మృగాలకు చెందినవేనని నిర్ధరించారు.

"కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ నెలకొల్పాలి"

సింగరేణి కార్మికుల విజ్ఞప్తి

కొత్తగూడెం, జనవరి 6—

ఆలస్యం చేయకుండా కొత్తగూడెంలో బొగ్గు ప్రాతిపదికపైన ఎరువుల కర్మాగారం నెలకొల్పడానికి సముచిత చర్యలు వెంటనే గైకొనాలని అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు అనుబంధంగా వున్న సింగరేణి గనుల కార్మిక సంఘం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

ఇందువరకు వెలికితీసిన పద్ధతి కొట్టు పక్కరించడానికి ఈ కర్మాగారం సహాయ ఉన్నులు కాకుండా, కొత్తగూడెం ఏలెందు భూతం కాగలదని కూడా ఆ సంఘం ప్రాంతంలో వెయ్యి అడుగుల లోతున సూచించింది.

రాష్ట్రంలో పారిశ్రామిక అవసరాలతిని అభివృద్ధి చేయడానికి: అపారమైన బొగ్గు నిధులు, కిన్నెరసాని నుంచి నీటిసరఫరాయం, థర్మల్ స్టేషన్ నుంచి విద్యుత్తు లభించగల కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తేవాలని కోరింది.

కొత్తగూడెంలో న్యాయవంతమైన ఎరువుల కర్మాగారం స్థాపనకు సంయుక్త కార్యావరణ సంఘంగా ఏర్పడిన పురప్రజలను ఈ కార్మిక సంఘం కోరియాడింది.

కొత్తగూడెంలో ఎరువుల కర్మాగారం నెలకొల్పనట్లయితే వెనుకపడిన ఖమ్మం జిల్లా అభివృద్ధి కావడానికి దోహదం చేసినట్టు కాగలదని. నిరుద్యోగ సమస్యను ఎరి

పెత్తందారు

"భార్యాభర్తలు"

అమెరికా విదేశాంగ శాఖ

న్యూయార్క్, జనవరి 6— అమెరికా ప్రెసిడెంట్‌గా ఎన్నికైన రిచర్డ్ నిక్సన్ విదేశాంగ శాఖలో మూడు కీలక ఎదవులకు మొన్న నియామకాలు జరిపారు. వారిలో ఇద్దరు దౌత్య కార్యధురీణులు.

ఇరి యిట్ రిచర్డ్‌సన్ విదేశాంగ శాఖ ఉపమంత్రిగా నియమితులైనారు. ఈయన వయస్సు 48 సంవత్సరాలు. ప్రస్తుతం మసాచూసెట్స్ అటార్నీ - జనరల్‌గా వున్నారు ఈయన విదేశాంగ మంత్రిగా నియమితులైన శ్రీ విలియం పి. రాజర్స్‌కు సహాయకులు. విదేశాంగశాఖ ద్వితీయస్థానం.

శ్రీ అలెగ్జాండర్ హాన్స

అరాజకం సృష్టికి కమ్యూనిస్టుల వ్యూహం

బీహార్ ఎన్నికల సభలో ప్రసంగిస్తూ హోం మంత్రి వై. బి. చావన్ హెచ్చరిక

జరౌని, జనవరి 6—

దేశంలో అరాచక స్థితిని కల్పించడానికి, తమ స్వప్రయోజనాల సాధనకు మరింత తీవ్ర పరిస్థితిని సృష్టించడానికి కమ్యూనిస్టులు వ్యూహం పన్నుతున్నారని కేంద్ర హోంమంత్రి శ్రీ వై. బి. చావన్ ఇక్కడ పేర్కొన్నారు.

ఇక్కడ ఒక ఎన్నికల సభలో ప్రసంగిస్తూ శ్రీ చావన్ దేశంలో అభివృద్ధికృషి కుంటుపడితే ప్రజల అసంతృప్తిని తమ స్వప్రయోజనాలకు వినియోగించుకొనవచ్చునని కమ్యూనిస్టులు భావిస్తున్నారని అన్నారు. సుఖసంతోషాలతో ప్రతికేవారు కమ్యూనిస్టులుగా మారారని వారికి (కమ్యూనిస్టులకు) తెలుసు, అని ఆయన అన్నారు.

మాతృదేశ విరోధులపట్ల నమ్రత చూపుతున్న కమ్యూనిస్టులను ఆయన ఖండించారు. బ్రిటిషువారిపై స్వాతంత్ర్య పోరాటం కాలంలోను, 1962 చైనా దురాక్రమణ సందర్భంలోను మాతృదేశం తీవ్ర ప్రమాదంలో వున్నప్పుడు ఈ కమ్యూనిస్టులు ఏమి చేస్తున్నారు? అని ఆయన ప్రశ్నించారు. దేశ రక్షణ శక్తిని పెంపొందించకపోగా కమ్యూనిస్టులు చైనా దురాక్రమణ చేయలేదని మాట్లాడారు, అని ఆయన అన్నారు.

"నాల్గవ జనరల్ ఎన్నికల అనంతరం పరిపాలన స్వీకరించిన పెక్కు యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందినవి. ఒక్క బీహార్‌లోనేకాదు. పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలలో ఎక్కడకూడా స్థిరంగా నిలవలేకపోయినవి. ఈ ప్రభుత్వాల అస్థిరత్వం మూలంగానే ఈ రాష్ట్రాలలో మధ్యంతర ఎన్నికలు జరగవలసి వచ్చింది.

విభిన్నభిప్రాయాలతో వున్న పెక్కు పార్టీలు కలసి ఏర్పడిన ఫ్రంట్ ప్రభుత్వాలు అంతరంగిక కలహాలతో ఎన్నిన్నాళ్లో పోయినవి. కమ్యూనిస్టుల ప్రాబల్యంతో వున్న ప్రభుత్వాలు ప్రజల వనరులను కోసం కృషిచేయడం మాని పెరాడ్‌లు, బంద్‌లు వంటి అరాచక చర్యలను ప్రోత్సాహించడం సాగినవి.

"దేశాన్ని రక్షించదలచుకుంటే సుస్థిర ప్రభుత్వాలను స్థాపించి, ప్రజల శ్రేయస్సాధనకోసం కృషిచేసే కాంగ్రెస్ పార్టీని మీరు ఎన్నికలలో గెలిపించండి. గత రెండు దశాబ్దాల కాలంలోను కాంగ్రెస్ చేయవలసినదంతా చేసిందని నేను చెప్పడంలేదు. అయితే, ఈ కాలంలో కాంగ్రెస్ ఏమీ సాధించలేకపోయిందనడం నిజం కాబోదు. చేయగలిగినంత వరకు చేసింది. ఇతర దేశాలు సాధించిన అభివృద్ధితో మన అభివృద్ధి పోల్చుకుని మనం గర్వపడవచ్చు" అని శ్రీ చావన్ చెప్పారు.

సుస్థిర ప్రభుత్వం స్థాపించగల పార్టీని గెలిపించాలి

సందిట్ నెహ్రూ దూరాలోచనతో అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించగలిగిన ప్రభుత్వం స్థాపించగల పార్టీని గెలిపించవలసిందిగా శ్రీ చావన్ బీహారు ప్రజలను కోరారు.

ఎన్నికల సభలలో పాల్గొనే నిమిత్తం ఇక్కడకు వచ్చిన శ్రీ చావన్ భక్తియార్ పూర్, ఫాతార్, బారా పట్టణాలలో సభలలో ప్రసంగిస్తూ దేశ భవిష్యత్తును తీర్చి దిద్దగలిగినవారు యువకులేనని అన్నారు. "మేము స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం మీకిచ్చివెడుతున్నాం. మీరు దానిని కాపాడుకొనండి" అని ఆయన యువకులకు సూచించారు.

హైదరాబాద్‌లో జరిగిన అఖిలభారత యాదవ మహాసభ సందర్భంలో ఎడమనుంచి: శ్రీ బి. పి. మండల్ (బీహార్ మాజీ ముఖ్యమంత్రి), రావు బీరేంద్రసింగ్ (హరియానా మాజీ ముఖ్యమంత్రి), శ్రీ రామ్‌దత్ యాదవ్ (అఖిలభారత యాదవ మహాసభ కార్యదర్శి), శ్రీ డి వి దాస్ (విజయవాడ పట్టణ యాదవ మహాసభ అధ్యక్షులు)

వచ్చే మధ్యంతర ఎన్నికలకు వివిధ పార్టీల సన్నాహాలు

పశ్చిమ బెంగాల్‌లో ఒకే అభ్యర్థి నాలుగు నియోజక వర్గాల నుంచి పోటీ

రామ్‌ఘర్ రాజా కుటుంబం మొత్తం పోటీకి సిద్ధం

న్యూఢిల్లీ, జనవరి 5—

పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలలో మధ్యంతర ఎన్నికల తేదీలు దగ్గరపడుతున్న కొలదీ, వివిధ రాజకీయ పార్టీలు తమతమ ఎన్నికల ప్రచారాన్ని తీవ్రతరం చేస్తున్నట్టు ఆయా రాష్ట్రాల నుంచి ఇక్కడకు అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

పశ్చిమ బెంగాల్‌లో మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రులు శ్రీ పి. సి. సేన్, శ్రీ అజయ్ ముఖర్జీ, శ్రీ పి. సి. ఘోష్, మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసులు వచ్చే మధ్యంతరం ఎన్నికలలో ఒకే అభ్యర్థిని ఎదుర్కొనబోతున్నారు. బెంగాలీ దళ్ అభ్యర్థి శ్రీ సుధాన్య భక్షి పై నలుగురు పోటీచేస్తున్న నియోజకవర్గాలలో పోటీ చేస్తున్నారు.

శ్రీ పి. సి. సేన్, శ్రీ అజయ్ ముఖర్జీలు ఆరమ్‌బాగ్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్నారు. డాక్టర్ పి. సి. ఘోష్ ఖూర్ గ్రామ్ నియోజకవర్గం నుంచి, శ్రీ జ్యోతి బసు కలకత్తాలోని బారనగర్ నియోజక వర్గం నుంచి పోటీ చేస్తున్నారు.

మిడ్నాపూర్ జిల్లాలోని తమ్‌లుక్ నియోజకవర్గం నుంచి మాజీ శ్రీ అజయ్‌ముఖర్జీ పోటీ చేస్తున్నారు. ఆ నియోజకవర్గం నుంచి కూడా శ్రీ బక్షి పోటీ చేస్తారు.

హుగ్లీ జిల్లాలోని ఆరమ్ బాగ్ నియోజక వర్గం, 24 పరగణాలజిల్లాలోని బారానగర్ నియోజకవర్గం రెండు కూడా కాంగ్రెసుకు, బక్కసంఘటనకు ప్రతిష్ఠా స్థానాలుగా పరిగణిస్తున్నారు. ఆరమ్‌బాగ్ నియోజకవర్గంలో శ్రీ పి. సి. సేన్, శ్రీ అజయ్‌ముఖర్జీలు పోటీ చేస్తున్నారు. గత సాధారణ ఎన్నికలలో శ్రీ ముఖర్జీ ఈ నియోజకవర్గం నుంచి కొద్దిపాటి మెజారిటీతో శ్రీ సేన్‌పై గెలుపొందారు. బారానగర్ నియోజక వర్గంలో శ్రీ జ్యోతిబసుతో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ అమర్ భట్టాచార్య పోటీ చేస్తున్నారు.

గత సాధారణ ఎన్నికలలో ఈ నియోజకవర్గం నుంచి శ్రీ బసు కాంగ్రెసు అభ్యర్థిపై రెండు వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

ఈ రెండు నియోజకవర్గాలలోను కాంగ్రెస్ అభ్యర్థులకు సహాయకారిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్‌లు బహిరంగసభలలో ప్రసంగిస్తారని కాంగ్రెసు వర్గాలద్వారా తెలుస్తున్నది.

రాష్ట్రంలోని మధ్యంతరం ఎన్నికలలో లోకదళ్ 57 నియోజక వర్గాలలో పోటీ చేయబోతున్నది. కొద్దికాలంపాటు పరిపాలన కొనసాగించిన శ్రీ పి. సి. ఘోష్ మంత్రివర్గంలో మంత్రులుగా పనిచేసిన శ్రీ గంగాధర్ ప్రమాణిక్, శ్రీ అమిత్ అలీలు కూడా ఆ అభ్యర్థులలో వున్నారు. మరి పది నియోజకవర్గాలలో అభ్యర్థుల పేర్లను త్వరలో ప్రకటిస్తామని దళ్ ప్రధాన కార్యదర్శి శ్రీ అజిత్‌రాయ్ ముఖర్జీ చెప్పారు. దళ్ అభ్యర్థుల జాబితాలో అనేకమంది మాజీ కాంగ్రెస్ నాయకుల పేర్లు వున్నాయి.

ఏ పార్టీకి మెజారిటీ రాదని శ్రీ ప్రేమ్‌భాసిన్

వచ్చే మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెసుకు గాని, బక్క సంఘటనకు గాని ఏ ఒక్కదానికి పూర్తి మెజారిటీగాని లేక ప్రభుత్వం ఏర్పాటు చేయగల కనీస మెజారిటీ గాని రాగిలదనే నమ్మకం తనకు లేదని అఖిల భారత ప్రజాసోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమ్‌భాసిన్ విన్న కలకత్తాలో తెలియజేశారు.

వచ్చే మధ్యంతర ఎన్నిక అఖరుది కాదని, కాంగ్రెస్‌గాని, బక్కసంఘటనగాని ప్రభుత్వం ఏర్పాటుచేసినా ఒక సంవత్సరం లోపునే తిరిగి ఎన్నిక జరగవచ్చునని తాను ఊహిస్తున్నట్టు కూడా ఆయన చెప్పారు.

రాష్ట్రంలో ఇరవై నాలుగువేల రెండు వందల పద్నాలుగు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ఎన్నికలాధికారి శ్రీ ఎస్. కె. ముఖర్జీ గత రాత్రి కలకత్తాలో తెలియజేశారు. ఓటు చేయడానికి ఏ ఓటరు రెండు మైళ్ళ దూరంకంటే ఎక్కువ ప్రయాణం చేయనవసరం వుండదని ఆయన ఆకాశవాణి కలకత్తా కేంద్రం నుంచి ప్రసంగిస్తూ చెప్పారు.

1968 సంవత్సరం ఆఖరుకు తయారుచేసిన ఓటర్ల జాబితానుబట్టి రాష్ట్రంలో రెండుకోట్ల ఆరు లక్షల మంది ఓటర్లు వున్నారు.

పార్టీ వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొంటున్నందుకు 24 పరిగణాలు, హౌరా, కేంద్ర కలకత్తాలలో పదకొండుమంది కార్యకర్తలను బంగా కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గం పార్టీనుంచి సస్పెండ్ చేసింది. ఇరవైనాలుగు పరగణాలజిల్లా కార్యవర్గాన్ని కూడా రద్దు చేసింది.

శ్రీ హనుమయూన్ కబీర్ అంచనా

ఉత్తరప్రదేశ్‌రాష్ట్రంలో మినహా వచ్చే ఫిబ్రవరి నెలలో జరిగే మధ్యంతర ఎన్నికలలో ఏ పార్టీకి మంత్రివర్గం ఏర్పాటుచేసే మెజారిటీ రాదని లోక్‌దళ్ నాయకుడు శ్రీ హనుమయూన్ కబీర్ విన్న కలకత్తాలో జరిగిన తమ పార్టీ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు. ఆ రాష్ట్రాలలో మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పాటు తప్పదని. ప్రజాస్వామిక శక్తులుకలసి, మంత్రివర్గాలు ఏర్పాటుచేయాలని ఆయన చెప్పారు.

పంజాబ్‌లో

ఎన్నికల అనంతరం పార్టీకి విధేయులమై వుంటామని ప్రతిజ్ఞ తీసుకునేందుకు అకాలీదళ్ అమృతసర్‌లో ఏర్పాటుచేసిన సమావేశానికి ఎన్నైందుమంది సభ్యులు హాజరుకాలేదు. 43 మంది అభ్యర్థులు మాత్రం ప్రతిజ్ఞ తీసుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాం సింగ్, శ్రీ గియాన్ సింగ్ రారేవాలాలు కూడా సమావేశానికి హాజరయ్యారు.

హోషియార్‌పూర్ పార్లమెంటరీ నియోజకవర్గం ఉప ఎన్నికలో జనసంఘ్ అభ్యర్థిని బలపర్చడానికి అకాలీదళ్ నిర్ణయించినట్టు జనసంఘం వర్గాలు విన్న జలంధర్‌లో తెలియజేశాయి. ఏడు జనసభా నియోజకవర్గాలలో సర్దుబాట్లకు కూడా ఉభయ పార్టీలు అంగీకరించినట్టు ఆ వర్గాలు తెలియచేశాయి.

రిపబ్లికన్ పార్టీ

రాష్ట్రంలో జరిగే మధ్యంతరం ఎన్నికలలో 34 మంది అభ్యర్థుల జాబితాను రిపబ్లికన్ పార్టీ ఖరారుచేసినట్టు జలంధర్ నుంచి విడుదలచేసిన పార్టీ ప్రకటనను బట్టి తెలుస్తున్నది. హోషియార్‌పూర్ పార్లమెంటరీ నియోజకవర్గం ఉప ఎన్నికలో పోటీ చేయడానికి నిర్ణయించి, శ్రీ దువిందర్‌సింగ్‌ను అభ్యర్థిగా ప్రకటించింది.

ఏ ఇతర పార్టీలతోను ఎన్నికల సర్దుబాట్లను రిపబ్లికన్ పార్టీ చేసుకొనలేదు లేదు.

బీహార్

మధ్యంతరం ఎన్నికలలో విజయం పొందడానికి తమ పార్టీ సర్వశక్తులతో కృషి చేస్తుందని బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీఅంబికా శరణ్‌సింగ్ విన్న ఇక్కడ తెలియజేశారు. తాముకాంగ్రెస్ విజయానికి చురుకుగా పనిచేయబోమని తలచడం సరికాదని ఆయన చెప్పారు. ఈయనను ఎన్నికలలో పోటీ చేయవలదని కాంగ్రెస్ అగ్రనాయకత్వం నిర్ణయించింది.

అనేకమంది తామే కాబోయే ముఖ్యమంత్రులమని ప్రచారం చేసుకుంటున్నారని, ఇది నూతన సమస్యలను సృష్టిస్తుందని, కాంగ్రెస్ అగ్రనాయకత్వం తక్షణం ఈ ప్రచారాన్ని అరికట్టాలని ఆయన కోరారు.

రామ్‌ఘర్ రాజా కుటుంబం మొత్తం ఎన్నికల ప్రచారంలోకి దిగింది. రామ్‌ఘర్ రాజా కామాఖ్యనారాయణ్‌సింగ్ రాష్ట్ర శాసన సభకు పోటీ చేయబోతున్నారు. రాజా సోదరుడు, రాజా సమీరుడు, రాజా తల్లి కూడా మధ్యంతరం ఎన్నికలలో జనతా పార్టీ టికెట్టుపై పోటీచేయబోతున్నారు. తమ పార్టీ తరఫున 151 అభ్యర్థుల ఎన్నిక పూర్తి అయిందని, మరి 25 మందిని ఎన్నికచేస్తామని శ్రీ నారాయణ్‌సింగ్ పాట్నాలో తెలియజేశారు.

ఏ ఒక్క పార్టీకి రాష్ట్రంలో మెజారిటీ రాదని కూడా ఆయన చెప్పారు.

ప్రస్తుతానికి ఏ రాజకీయ పార్టీతోను ఎన్నికల అవగాహన లేకపోయినప్పటికి, స్వతంత్రపార్టీ, భారతీయ క్రాంతిదళ్‌తో కలసి మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటు చేసే విషయం ఆయన నిరాకరించలేదు.

లోక తాంత్రిక్ కాంగ్రెస్, ప్రజా సోషలిస్టుపార్టీలు రెండూ సంయుక్త ఎన్నికల ప్రణాళికను విన్న పాట్నాలో ప్రకటించాయి. అయితే, సంయుక్త సోషలిస్టుపార్టీ తన ప్రత్యేక ఎన్నికల ప్రణాళికలను ప్రకటించింది. ఈ మూడు పార్టీలు కలసి ఎన్నికలలో సంయుక్తంగా పోటీచేయబోతున్నాయి. హిందీ, భూసంస్కరణల విషయం మినహా మిగిలిన అన్ని విషయాలలోను రెండు ప్రణాళికలు ఒకేవిధంగా వున్నాయి.

మద్రాసు మంత్రి శ్రీ గోవిందస్వామికి అకస్మికంగా సుస్తీ

నాగర్‌కోయిల్ ఆస్పత్రిలో క్రమంగా కోలుకుంటున్నారట

మద్రాసు, జనవరి 6— ఉప ఎన్నిక ప్రచార సందర్భంలో నాగర్‌కోయిల్‌లో వున్న మద్రాసు వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. గోవిందస్వామి నిన్న తెల్లవారుఝామున అకస్మికంగా వ్యాధిగ్రస్తులైనారని కన్యాకుమారికలెక్టర్ ముఖ్యమంత్రికి అందజేసిన సమాచారంవలన తెలుస్తున్నది.

శ్రీ గోవిందస్వామిని నాగర్‌కోయిల్ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ ఆయనకు కొత్తగా రక్తం ఇచ్చారు.

కొంతకాలం క్రితం శ్రీ గోవిందస్వామి రక్తపు వాంతులు చేసుకొనగా ఇక్కడ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందారు.

రాష్ట్ర మంత్రులు శ్రీ కరుణానిధి శ్రీ నెడుంజెళియన్, శ్రీ ముత్తుస్వామి నాగర్ కోయిల్‌లోనే వున్నారు. వారు ఆస్పత్రిలో శ్రీ గోవిందస్వామిని చూశారు.

విద్యార్థుల హిందీ వ్యతిరేకోద్యమం

మద్రాసు, జనవరి 6—క్రిస్టమస్ సెలవుల అనంతరం కాలేజీలు పునఃప్రారంభింపగా జిల్లాలలో విద్యార్థుల హిందీ వ్యతిరేకోద్యమం వలన తిరిగి కళాశాలలు మూసివేయడం మద్రాసు విద్యాశాఖ అధికార వర్గాలకు ఆందోళన కలిగిస్తున్నట్టు తెలుస్తున్నది.

విద్యార్థుల ఆందోళన ఇంగ్లీషు, హిందీ వార్తా ప్రసారాల టైములో మార్పులేకపోవడం వైపుకు మరలింది వార్తా ప్రసార వేళలో మార్పు హిందీకి ప్రాముఖ్యత నీయడమేనని విద్యార్థులు అభిప్రాయపడ్డారు.

రాష్ట్రంలో ఏకోపాధ్యాయ హిందీ పాఠశాలలను ప్రారంభించాలని, వీటిని దక్షిణ భారత హిందీ ప్రచారసభ నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయం విద్యార్థుల ఆందోళనను రెచ్చగొట్టినట్టు కన్పిస్తున్నది.

పరిపాలనా సంస్కరణల కమిషన్ తరఫున ప్రభుత్వ పరిపాలనకు చెందిన భారతీయ సంస్థ అధ్వర్యంలో డాక్టర్ వి. ఏ. పాయ్ ఎసెండికర్, శ్రీ ఎస్. ఎస్. కీర సాగర్‌లు చేసిన పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది.

అధికార కార్యక్రమ నిర్వహణలోను, నిర్ణయాలు చేసే విషయంలోను వ్యక్తిగత సంబంధాలు ప్రధాన ప్రభావం కలిగి వుంటున్నాయని, ఎల్లప్పుడూ హేతుబద్ధ పరిశీలన ప్రాతిపదికపై జరగడం లేదని కూడా ఆ అధ్యయనంలో వెల్లడైంది.

వ్యవసాయం, పరిశ్రమల రంగాలలో ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్న ప్రభుత్వ సంస్థలలో పనిచేసే ఒకటి, రెండు, మూడు తరగతులలోని 723 మంది సివిల్‌ఉద్యోగులను వారు ఇంటర్వ్యూ చేశారు.

అభివృద్ధి కార్యక్రమాల బాధ్యతలు నిర్వహిస్తున్న సివిల్ ఉద్యోగులు, సాధారణంగా అందరూ సమ్మేళితంగా, నిరంకుశులుగా వ్యవహరించడం లేదని కూడా ఆ అధ్యయనంలో వెల్లడైంది. ఉద్యోగులలో 35 శాతం మంది వినిబంధనలు మార్చడానికి విలులేనివనే అభిప్రాయంలో వున్నారని కూడా వెల్లడైంది.

రిపబ్లిక్ దినోత్సవాలు

పది వేల మందికి పైగా పెరేడ్‌లో పాల్గొనగలరట

న్యూఢిల్లీ, జనవరి 6— ఈ సంవత్సరం రిపబ్లిక్ దినం సందర్భంగా జరిగే పెరేడ్‌లో పది వేలమందికి పైగా శ్రీమతులు, బాలబాలికలు పాల్గొనగలరని తెలుస్తున్నది. సన్నాహాలు చురుకుగా సాగుతున్నాయి.

నావిక, వైమానిక, ఎదాతి దళాలకు చెందిన దళాలు అప్పుడే ఢిల్లీకి చేరినవి. ఎన్.సి.సి. దళాలు ఇప్పుడిప్పుడే ఇక్కడకు వస్తున్నాయి.

స్వేచ్ఛగా ఎన్నికలు జరగడానికి అనువైన వాతావరణం

త్రివేంద్రం సభలో శ్రీ నిజలింగప్ప ఉద్బోధ

త్రివేంద్రం, జనవరి 6—నాగర్‌కోయిల్‌లో స్వేచ్ఛగా ఎన్నికలు జరగడానికి అనువైన వాతావరణాన్ని సృష్టించవలసిందిగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప మొన్న ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడకు వచ్చిన వెంటనే జారీచేసిన ఒక ప్రకటనలో శ్రీ నిజలింగప్ప పైవిధంగా విజ్ఞప్తిచేయడం జరిగింది.

ఈ నెల ఎనిమిద తేదీన పార్లమెంటరీ ఉపఎన్నిక జరగనున్న నాగర్‌కోయిల్ నియోజకవర్గంలో ఇటీవల కొన్ని అవాంఛనీయసంఘటనలు జరిగినట్టు తనకు వార్తలు అందాయని, అధికారులు "పక్షపాత" వైఖరితో వ్యవహరిస్తున్నట్టు కూడా వార్తలు అందాయని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

దేశంలో స్వేచ్ఛగా ఎన్నికలు జరగడం దేశానికి, ప్రజాస్వామ్యానికి గర్వకారణమని అయితే పరిస్థితి మారుచెంది, ఎన్నికలు స్వేచ్ఛగా జరగని పక్షంలో దేశంలో ప్రజాస్వామ్యం మనుగడకానికి అదే నాంది కాగలదని ఆయన అన్నారు.

శ్రీ నిజలింగప్పకు ఘన స్వాగతం

ఇక్కడకు వచ్చిన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు కాంగ్రెసువర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ కె సి. అబ్రహాం మరి పలువురు పి. సి. సి. అగ్రనాయకుల అధ్వర్యంలో వందలాది ప్రజలు ఘనస్వాగతం చెప్పారు.

పి.సి.సి. అధ్యక్షులు శ్రీ టి. ఎ. బాబా రాష్ట్రవ్యాప్తంగా 35 రోజులపాటు జరిపిన పాదయాత్ర ముగింపు సందర్భంగా జరిగే ప్రదర్శనలో పాల్గొనే నిమిత్తం శ్రీ నిజలింగప్ప నే దిక్కడకు ప్రత్యేకంగా వచ్చారు.

అనేక సంస్థల రక్షున శ్రీ నిజలింగప్పకు పూలమాలలనువేసి గౌరవించారు.

కేరళలో శాంతి భద్రతలు మృగ్యం

త్రివేంద్రం, జనవరి 6— కేరళ రాష్ట్రంలో శాంతి భద్రతలు వెలకొని ఉన్నాయని తాను అనుకొనడంలేదని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప మొన్న ఇక్కడ అన్నారు.

ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ నిజలింగప్ప హత్యలు, దోపిడీలు పోలీస్ స్టేషన్‌లపై దాడులు జరుగుతూవుండగా రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా కొనసాగుతున్నదో తనకు అర్థంకావడం లేదని అయన అన్నారు.

ప్రాథమిక విద్యకు కేంద్రం సహాయం

హైదరాబాద్ పత్రికా గోష్ఠిలో కేంద్ర మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ వివరణ

హైదరాబాద్, జనవరి 6—

ప్రాథమిక విద్యకు సంబంధించి రాష్ట్రాలకు వీలైనంత సహాయం అందజేస్తామని కేంద్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ నే దిక్కడ చెప్పారు.

డాక్టరు సేన్ నేడు ఇక్కడకు వచ్చినప్పుడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు.

పాఠశాల విద్య రాష్ట్రానికి సంబంధించినదనుండవలన విశ్వవిద్యాలయ గ్రాంట్స్ కమిషన్ మాదిరిగా స్కూల్స్ గ్రాంట్స్ కమిషన్‌ను ఏర్పాటు చేయడం సాధ్యంకాదని అయన మరి ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ప్రాథమిక విద్యకు ఆర్థికవనరు కల్పించేందుకు విద్యా సెస్సు విధించేందుకు వీలుగా నమూనా పట్టం రూపొందించే ప్రతిపాదన ఏమైనా వుందా అని అడిగిన ప్రశ్నకు, ఆ విషయం పరిశీలనలో వుందని విద్యామంత్రి చెప్పారు.

ప్రాథమిక విద్యకు రాష్ట్రాలు చూసుకోవాలని చెప్పారు.

ఇక్కడ రెండురోజుల పాటు జరుగనున్న కేంద్ర విద్యా సలహాసంఘం స్థాయీసంఘ సమావేశానికి డాక్టర్ సేన్ హాజరౌతారు.

బీహార్ ప్రభుత్వం కనుక రాష్ట్ర ఖాదీ గ్రామోద్యోగ మండలిని అదుకొనక పోయి నట్టయితే మండలిని మూసివేయవలసి వస్తుందని గ్రామోద్యోగ మండలి ప్రతినిధి ఒకరు అన్నట్టు పాట్నా వార్త.

కెనడా పార్లమెంటరీ ప్రతినిధివర్గం న్యూఢిల్లీ ఆగమనం

విమానాశ్రయంలో లోకసభ స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి ప్రభృతుల ఘన స్వాగతం

న్యూఢిల్లీ, జనవరి 6— కెనడాకు చెందిన ఎనిమిదిమంది సభ్యులు గల పార్లమెంటరీ ప్రతినిధి వర్గం ఇండియాలో వారం రోజులు పర్యటించే నిమిత్తం నిన్న ఇక్కడకు వచ్చారు.

కెనడా పార్లమెంటరీ ప్రతినిధి వర్గానికి విమానాశ్రయంలో లోకసభస్పీకర్ శ్రీ ఎన్. సంజీవరెడ్డి, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి డాక్టర్ రామ్‌సుభగ్‌సింగ్ ప్రభృతులు స్వాగతం చెప్పారు.

ఇండో-కెనడా మైత్రీ సంఘం కెనడా ప్రతినిధి వర్గానికి సన్మానం చేశారు. ఈ సంఘానికి కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్ ప్రధాన పోషకులుగా వుంటున్నారు.

లోకసభ డిప్యూటి స్పీకర్ శ్రీ ఆర్. కె. ఖాదిల్కార్, రాజ్యసభ డిప్యూటి చైర్మన్ శ్రీమతి వయొలెట్ అల్వా ప్రభృతులు కూడా విమానాశ్రయంలో కెనడా ప్రతినిధి వర్గానికి స్వాగతం చెప్పారు.

కెనడా కామన్స్ సభ స్పీకర్ ఈ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తున్నారు. రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్ ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ ప్రభృతులను వారు కలుసుకొని చర్చలు జరుపుతారు.

అగ్రా, బొంబాయి, ఆజంతా, ఎల్లోరాలను కూడా కెనడా ప్రతినిధివర్గం సందర్శించగలదు.

జాతీయాభివృద్ధిలో సివిల్ ఉద్యోగుల పాత్ర

కొత్త పరిస్థితులకు అనుగుణంగా మారలేదని పరిశోధనలో వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 6—

జాతీయాభివృద్ధి కార్యక్రమాలలో తన కొత్త పాత్రకు తగిన విధంగా దేశంలోని సివిల్ సర్వీస్ పనిచేయడంలేదని పరిశోధనలో వెల్లడైంది.

పెషావర్‌లోని అమెరికన్ స్థావరం

మార్చినెలలో మూసివేత

న్యూఢిల్లీ, జనవరి 6— నిశ్చిమ పాకిస్తాన్‌లో పెషావర్ సమీపంలోని బాడాబేర్ వద్ద వున్న అమెరికా కమ్యూనికేషన్ల స్థావరాన్ని. నిర్ణీతకాలానికి మూడు నెలల ముందుగా ఈ ఏడాది మార్చి నెలాఖరుకల్లా మూసివేయడం జరగగలదని తెలుస్తున్నది.

మూసివేత కార్యక్రమాలు ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని, కొన్ని పరికరాలను కూడా తొలగించడం జరిగిందని 'పాకిస్తాన్ టైమ్స్' వెల్లడించింది.

ఈనెలాఖరుకల్లా స్థావరంలోని పరికరాలను తొలగించడం జరుగుతుంది. యూరప్‌లోని ఉన్నత స్థావరానికి ఈ సామగ్రిని చేరవేస్తాయి. ఈ సామగ్రిని తీసుకువెళ్లే నిమిత్తం అమెరికాకు చెందిన పెద్ద రవాణా విమానాలు ఈ నెలలో పెషావర్ రాగలవని తెలుస్తున్నది.

స్థావరానికి ఎదేళ్ళ కౌలు గడువు ఈఏడాది జూలై నెలతో ముగియనున్నది. తిరిగి గడువునుపొడిగించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం నిరాకరించిన దృష్ట్యా. స్థావరాన్ని మూసివేయడం జరుగుతున్నది.

చేరడం ప్రారంభమవుతున్నది.

వీరికాక, సరిహద్దు భద్రతాదళాల సభ్యులు. పోలీసులు, మాజీ మిలిటరీ పాఠశాలల విద్యార్థులు, జానపద నృత్యకారులు, సంగీత కళాప్రవీణులుకూడా ఈ ఉత్సవాలలో పాల్గొంటారు.

రక్షణశాఖ సంస్థల ఉద్యోగులు కూడా ఈ ఏడు పెరేడ్‌లో పాల్గొంటారు.

పెరేడ్‌కు మేజర్ జనరల్ ఎస్. కె. కొర్లా నిర్వహిస్తారు.

విమాన విన్యాసాలతో పెరేడ్ ముగుస్తుంది.

అసిస్టెంట్ కమాండెంట్స్

(కమ్యూనికేషన్సు) రిక్రూట్‌మెంట్

సరిహద్దు భద్రతాదళము

సరిహద్దు భద్రతాదళం కమ్యూనికేషన్ల విభాగంలో కొన్ని అసిస్టెంట్ కమాండెంట్స్ తాత్కాలిక పదవులలో ఖాళీలను భర్తీచేయడానికి దరఖాస్తులు కోరబడుతున్నవి.

అభ్యర్థులు ఈ క్రింది కనీస అర్హతలు కలిగి వుండవలెను: (ఎ) బి.ఎస్.సి. టెలికమ్యూనికేషన్స్/రేడియో ఇంజనీరింగులో ఇంజనీరింగు డిగ్రీ (సెకండ్ డివిజన్) లేదా గుర్తింపబడిన యూనివర్శిటీనుంచి దానికి సమమైనది, లేదా (బి) గుర్తింపబడిన యూనివర్శిటీ నుంచి వైర్లెస్ ప్రత్యేక అంశముగా నున్న పిజిక్సుతో ఎమ్. ఎస్సి. (సెకండ్ డివిజన్) లేదా (సి) కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో గుర్తింపబడిన ఇంజనీరింగు డిప్లొమాతోపాటు కనీసం అయిదు సంవత్సరముల ప్రత్యక్ష అనుభవము.

జీతం: రు. 325-25-600.35-670-EB-35-960 మరియు ప్రత్యేక జీతం రు. 150/- నిర్ణీతమైన శిక్షణను పూర్తిచేసిన తర్వాత మాత్రమే ఈ ప్రత్యేక జీతమును పొందుదురు. ఇవి క్లాస్ I పదవులు.

వయస్సు: 25 సంవత్సరాల లోపు. షెడ్యూల్డు కులాలు/తెగల అభ్యర్థులకు మరియు పైన ఉదహరించిన కేటగిరీ (సి)లో వరుసక్రమంలో ప్రత్యేక అర్హతలున్న వ్యక్తులకు 30 సంవత్సరాలవరకు సడలింపబడును.

పై వివరములను తెల్లకాగితంపై వ్రాసి చేసిన దరఖాస్తులను సాంకేతిక, విద్య తదితర అర్హతలలో కూడిన ఇంటర్వ్యూ యల్సు (పత్రములను డిప్యూటీ డైరెక్టర్ (ఆర్గనైజేషన్), బోర్డర్ సెక్యూరిటీఫోర్సు, 'ఇ' బ్లాక్, న్యూఢిల్లి-11 వారికి తి. 31-1-1969 లోపుగా చేరునట్లు పంపవలెను.

దరఖాస్తులలో అభ్యర్థి పూర్తి పేర

ఇండియా ఆర్థికాభివృద్ధికి ఫ్రాన్సు ఋణసహాయం

1250 లక్షల ఫ్రాంకుల మేరకు సమకూర్చే ఒడంబడికపై పారిస్‌లో సంతకాలు

న్యూఢిల్లీ, జనవరి 5—

ఫ్రెంచి వస్తువుల కొనుగోలు నిమిత్తం ఇండియాకు 1250 లక్షల ఫ్రాంకుల మేరకు సహాయం సమకూర్చడానికి ఉద్దేశించిన ఒక ఆర్థిక ఒడంబడికపై నిన్న పారిస్‌లో సంతకాలు జరిగాయి.

1250 లక్షల ఫ్రాంకులలో 620 లక్షల ఫ్రాంకులను "ఫెజిరీ" ఋణంగా సమకూరుస్తారు. దీనిని సాలీనా 32.5 శాతం వడ్డీ చొప్పున 20 సంవత్సరాల కాలంలో తిరిగి చెల్లించవలసివుంటుంది. తక్కిన 625 లక్షల ఫ్రాంకులను బ్యాంకి ఋణాలరూపేణా లభ్యంచేస్తారు. పదేళ్ళకాలంలో తిరిగి చెల్లించాలి.

ఇండియా సహాయక సంస్థ కార్యక్రమాలలో భాగంగా, ఇండియా ఆర్థికాభివృద్ధికి ఈ సహాయాన్ని ఫ్రాన్స్ సమకూరుస్తున్నది.

ఇండియా రాయబారి కార్యాలయం చార్జిడి అఫైర్స్ శ్రీ గురుబచన్‌సింగ్ ఫ్రాన్సు ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన ట్రెజరీ విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ దేగు నెజాల్‌లు ఇండియా, ఫ్రాన్సుల తరఫున ఈ ఒడంబడికపై సంతకాలు చేశారు.

ప్రభుత్వోద్యోగుల అక్రమ ప్రవర్తన

కేంద్ర దర్యాప్తు సంఘంచే ప్రాసిక్యూషన్లు ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 5— ప్రభుత్వోద్యోగులలో అవినీతి, అక్రమ ప్రవర్తనలకు సంబంధించిన అనేక నేరాల ప్రాసిక్యూషన్లను గత నవంబర్ నాటికి కేంద్ర దర్యాప్తు సంస్థ ప్రారంభించింది.

[illegible] అవినీతి, అక్రమ ప్రవర్తనలకు సంబంధించిన అనేక నేరాల ప్రాసిక్యూషన్లను గత నవంబర్ నాటికి కేంద్ర దర్యాప్తు సంస్థ ప్రారంభించింది. [illegible] ఆరోపణపై పరిదీప్ రెవు ప్రాజెక్టుకు చెందిన మాజీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను, ఒక రిటైర్డు సూపరింటెండింగ్ ఇంజనీర్‌ను, ముగ్గురు కంట్రాక్టర్లను ప్రాసిక్యూట్ చేయడం జరిగింది.

తనకు వచ్చే ఆదాయానికిమించి, ఆస్తులను సూపరింటెండింగ్ ఇంజనీర్ కలిగి వున్నట్టు దర్యాప్తులో వెల్లడైనది.

ఇండియా రాయబారి మాస్కో రాక

మాస్కో, జనవరి 5— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతోపాటు అదే విమానంలో మాస్కోలో ఇండియా రాయబారిగా నియమితులయిన శ్రీ డి.పి. ధీర్ కూడా మాస్కో వచ్చారు.

శ్రీ కిపల్‌సింగ్ స్థానే శ్రీ ధీర్ నియమితులయ్యారు.

జాన్ లానింగ్ మృతి

ప్రపంచంలో మొదటగా గుండె మార్పిడి శస్త్ర చికిత్స పొందిన వ్యక్తి

దేవర్స్ - కొలంబో, జనవరి 5 — ప్రపంచంలో మొదటగా గుండె, మూత్రపిండం మార్పిడి శస్త్ర చికిత్స పొందిన జాన్ లానింగ్ నిన్న, రాత్రి దేవర్స్ ఆసుపత్రిలో మరణించారు.

యాభై రెండేళ్ళ వయసు గల శ్రీ లానింగ్ ట్రక్కు డ్రైవర్‌గా పని చేస్తుండేవారు. న్యుమోనియాతో నిన్న రాత్రి మరణించినట్టు డాక్టర్లు ప్రకటించారు

సబ్ ఇన్‌స్పెక్టర్ హత్య

పాట్నా, జనవరి 5— పాట్నా జిల్లాలోని పీకాంగర్ సరాయ్ పోలీసు స్టేషన్ లోని మిర్కోహూర్‌లోని ఒక బియ్యం మిల్లుపై నిన్న దాడులు జరిపిన పిదప, కొంతమంది రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు ఇంజనీర్లతోను, ఇద్దరు కానిస్టేబుల్స్‌లను పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ తిరిగివస్తుండగా, 200 మంది గుంపు వారిపై దాడిచేసి సబ్‌ఇన్‌స్పెక్టరును చంపివేశారు.

విద్యుచ్ఛక్తి అక్రమంగా వినియోగించుకొంటున్న పారిశ్రామిక కేంద్రాలపై ఆకస్మిక దాడులు నిర్వహించే నిమిత్తం రాష్ట్ర ఎలక్ట్రిసిటీబోర్డు అహ్వానంపై సబ్-ఇన్‌స్పెక్టర్ రాగా, ఈ దుర్ఘటన సంభవించింది.

తిరునల్వేలిలో పోలీసు హత్య

తిరునల్వేలి, జనవరి 5 — నిన్న రాత్రి మరొకనితోపాటుగా గస్తీ డ్యూటీలోవున్న ఒక పోలీసు కానిస్టేబుల్‌ను కత్తిపోటుగాయాలతో కాక్కనాశం సమీపంలోని వరిచేలలో మరణించి పుండగా కనుగొన్నారు.

ఒక వ్యక్తి అనుమానాస్పద పరిస్థితులలో ట్రంకు పెట్టెను మోసుకొని వెడుతుండగా ఈ ఇద్దరు కానిస్టేబుల్స్ చూశారు. పోలీసులను చూచిన వెంటనే ఆ వ్యక్తి ట్రంకు పెట్టెను పారవేసి పలాయనం చిత్తగించాడు. ఒక ఇంటిలో దొంగిలింపబడిన నగలు వస్త్రాలు ఆ పెట్టెలో వుండడం చూచి, ఒక కానిస్టేబుల్ రెండవవాని అక్కడ డ్యూటీలోవుంచి పారిపోతున్న వ్యక్తిని ఎట్టుకొనడానికి ప్రయత్నించాడు

అయితే దొంగవెంట పడిన ఆ కానిస్టేబుల్ తిరిగిరాలేదు మదురాయి పొలంలో అతని శవం దొరికింది.

కంపాలా, జనవరి 5 — ఉగాండా వ్యవసాయం. ఆటవీ శాఖామంత్రి జాన్ కకోంజి తలకు గాయాలు తగిలినందుపలన మొన్న ఉదయం ఆస్పత్రిలో చేర్చారు.

ప్రజా స్వామ్యం పరిరక్షణకు కృషి

బీహార్ ఎన్నికల సభలలో హోం మంత్రి శ్రీ చవాన్ ఉద్బోధ

బరౌనీ, (బీహార్), జనవరి 5— ఒకే పార్టీ అధికారంలోకి వచ్చేటట్టు ఓటు చేయవలసిందిగా హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు ప్రజలకు ఉద్బోధించారు, లేనిపక్షంలో దేశం ప్రమాదస్థితిలో పడగలదని ఆయన హెచ్చరించారు.

ఎన్నో కష్టనష్టాలకోర్చి, దేశంలో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని స్థాపించడం జరిగింది. ప్రస్తుత అస్థిత పరిస్థితి కొనసాగిన పక్షంలో దేశంలో ప్రజాస్వామ్యం నశించి పోగలదని ఆయన హెచ్చరించారు.

బక్తియార్ పూర్, పట్నా, బర్హేమోకామాలలో బహిరంగసభలలో ప్రసంగిస్తూ, కడపటి జనరల్ ఎన్నికల తరువాత దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం హెచ్చినదని, ఒకే విధమైన సిద్ధాంతం, కార్యక్రమంలేని వివిధ మిశ్రమ ప్రభుత్వాలు అధికారంలోకివచ్చి, తమ తమ విభేదాల కారణంగా దేశంలో అస్థిత పరిస్థితిని సృష్టించాయని శ్రీ చవాన్ పేర్కొన్నారు.

కాన, ప్రాంతీయ తత్వాలను రెచ్చగొడుతున్న కాంగ్రెసేతర పక్షాలు అధికారంలోకి వచ్చిన పక్షంలో, దేశప్రగతికి అవరోధం కలగగలదని శ్రీ చవాన్ అన్నారు.

'కామన్వెల్త్‌నుంచి ఇంతలో ఇండియా వైదొలగబోదు'

లండన్ రాగానే విమానాశ్రయంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రకటన

రొడీషియా సమస్యపై ఆఫ్రికన్ నాయకులతో సమాలోచనలు జరపనున్నట్టు వెల్లడి

లండన్, జనవరి 6—

అద్యతనభావిలో కామన్వెల్త్‌నుంచి వైదొలగే ఉద్దేశం ఇండియాకు లేదని నిన్న ఇక్కడికి రాగానే భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఉద్ఘాటించారు.

కామన్వెల్త్ ఉత్తమ అంతర్జాతీయ వేదిక అని, వివిధ దేశాల నాయకులు సమావేశమై ప్రపంచ, రాజకీయ, ఆర్థిక సమస్యలపై పరస్పరం అభిప్రాయాలను తెలుసుకొంటారని, అది చాల ప్రయోజనకరమైనదని శ్రీమతి గాంధి వివరించారు.

ఇండియాలో ప్రధాని ఇందిరా గాంధి జరిపిన పత్రికా గోష్ఠి గురించి బ్రిటిష్ పత్రికలు "కొన్ని తప్పుడు ప్రకటనలను" ప్రచురించిన ఫలితంగా ఏర్పడిన అపోహల దృష్ట్యా కామన్వెల్ ఎట్ ఇండియా భావి సంబంధాలపై ఎన్నో ప్రశ్నలు వేయడంలో బ్రిటిష్ జర్నలిస్టులు విశేషాసక్తిని ప్రదర్శిస్తున్నారు.

శ్రీమతి గాంధి ఇలా బదులు చెప్పారు: "మేము కామన్వెల్త్ నుంచి వైదొలగగలమని నేను చెప్పినట్టుగా వచ్చిన వార్త నిజం కాదు."

ఒక క్లబ్‌గాని, ఒక అసోసియేషన్‌గాని సభ్యులకు ప్రయోజనకరంగా వున్నంత కాలం మనగలదని ఏనాడు ఫలదాయకంగా లేకపోతే అవాడే అది అవశ్యం కాగలదని శ్రీమతి గాంధి స్పష్టం చేశారు.

కామన్వెల్త్ ఎట్ల ఇండియా వైఖరి సుదీర్ఘమని, కామన్వెల్త్ నుంచి వైదొలగబోమని తాము పార్లమెంట్‌లో కూడా ప్రకటించామని శ్రీమతి గాంధి తెలియజేశారు.

విమాన ప్రమాదంలో మృతులైనవారి కుటుంబాలకు ప్రధాని సానుభూతి

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విలేకరులతో గోష్ఠి ప్రారంభమయ్యే ముందు నిన్న ఉదయం గాట్విక్ విమానాశ్రయం వద్ద అట్లాస్ బోయింగ్ విమానం కూలిపోగా సంభవించిన ఘోర ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తన గాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

ఈ ప్రమాదంలో మృతిచెందిన వారిలో పెద్దమంది భారతీయులు. వారందరు ఇండియాలో క్రిస్మస్ పర్వదినం జరుపుకొన్న తర్వాత తిరిగి లండన్ వస్తున్నారు.

కామన్వెల్త్ ప్రధానుల సభ చర్చనీయాంశాలు

కామన్వెల్త్ ప్రధానుల సమావేశం ముందున్న ప్రధానాంశాలేవో తెలపాలని ఒక విలేకరి కోరగా, శ్రీమతి గాంధి ఇలా బదులు చెప్పారు:

"అన్ని సమస్యలు-రాజకీయ, ఆర్థిక సమస్యలు ప్రధానమైనవి. ఒక సమస్యకు ప్రాధాన్యమిచ్చి, తక్కినవాటిని విస్మరించడం కూడదు."

బ్రిటన్ నిష్క్రమణ అనంతరం తమ రక్షణకు ప్రత్యేకమైన ఏర్పాట్లు జరగాలన్న దూర ప్రాచ్య దేశాల ఆకాంక్ష గురించి ప్రశ్నించగా, విదేశ స్థావరాలకు ఇండియా సుముఖంగా లేదని, అవి ఉద్రిక్తతను పెంచడానికి మాత్రమే తోడ్పడగలవని శ్రీమతి గాంధి బదులు చెప్పారు.

రొడీషియా సమస్య

రొడీషియా సమస్య గురించి ప్రస్తావిస్తూ ఇండియా అభిప్రాయాలు అందరికి తెలిసినవేనని, తాను లండన్‌లో వున్న కొద్ది రోజులలో కామన్వెల్త్ ఆఫ్రికన్ సభ్యులతో తాను సంప్రతింపులు జరపగలనని ప్రధాని శ్రీమతి గాంధి చెప్పారు.

మధ్య ఆసియాలో శాంతి పునరుద్ధరణానంతరం కాశ్మీరుగురించి తెల్పుతూ, నాల్గు ఆగ్రరాజ్యాల వత్తిడివల్లనైనా ఆ ప్రాంతంలో శాంతిని సాధించగలిగితే, అది హర్షదాయకం కాగలదని శ్రీమతి గాంధి చెప్పారు.

ఇజ్రాయెల్ మనుగడ వాస్తవమని, అయితే, ఒక దేశం మరొక దానిపై బలప్రయోగం చేయడం కూడదని ఆమె నిశ్చయం చేశారు.

శాశ్వత పరిష్కారాన్ని తాము కోరుతున్నామని, అయితే, శాంతి ఒక్కటయితే చేతులలోనే లేదని ఆమె నిశ్చయించేశారు.

ఇండో - పాక్ సమస్యలు

ఇండో-పాకిస్తాన్ సమస్యలు కామన్వెల్త్ ప్రధానుల సమావేశంలో చర్చకు రాకూడదని, సాధారణంగా ద్వైపాక్షిక సమస్య ఏదీ కామన్వెల్త్ చర్చనీయాంశం కాదని శ్రీమతి గాంధి అన్నారు.

చైనా సమస్య

చైనా సమస్యను ప్రస్తావించనున్నారా అన్న ప్రశ్నకు బదులు చెబుతూ, ఆసియా వ్యవహారాలలో భాగంగా అది పరిశీలనకు

(మిగతా 2 వ పేజీలో)

పూల్వల్లి, తెల్లిచేరి సంఘటనలపై న్యాయవిచారణ

ముఖ్యమంత్రి సంబూద్రిపాద్ తిరస్కృతి

త్రివేంద్రం, జనవరి 6— తెల్లిచేరి. పుల్వల్లి సంఘటనలపై న్యాయవిచారణ జరపాలన్న కేరళ ఎస్. ఎస్. పి. కాంగ్రెస్, కేరళ కాంగ్రెసుసభ్యుల అభ్యర్థనను రాష్ట్ర అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ త్రోసిపుచ్చారు.

ఆర్.ఎస్ పి. కి చెందిన శ్రీ ఆర్. ఎస్. ఉన్ని కూడా న్యాయవిచారణ జరగాలని కోరారు.

ఈ సంఘటనపై హర్రిస్సన్, మిత వాద కమ్యూనిస్టు పార్టీలతో పాటు 18 మంది సభ్యులు కలసి అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు.

మిథాపూర్ ఎరువుల ఫ్యాక్టరీకి అమోనియా దిగుమతులు: కేంద్రం సమ్మతి

న్యూఢిల్లీ, జనవరి 5—

గుజరాత్‌లో మిథాపూర్ వద్ద నెలకొల్పి ప్రతిపాదించిన బ్రహ్మాండమైన ఎరువుల ఫ్యాక్టరీ వినియోగం నిమిత్తం ద్రవరూపంలో అమోనియా దిగుమతికి అనుమతించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు సూత్రప్రాయంగా నిర్ణయం గైకొన్నది.

అయితే టాటా సంస్థ ఆ ఫ్యాక్టరీని నెలకొల్పడానికి అనుమతించడంపై మాత్రం తుది నిర్ణయం ప్రధాని లండన్‌నుంచి తిరిగి వచ్చిన తరువాత ప్రకటిస్తారు.

ఎనిమిది దశలలో నిర్మించే ఈ ఫ్యాక్టరీకి 168 కోట్ల రూపాయలు వ్యయం కాగలదు. సాలీనా 480,000 టన్నుల రసాయనక ఎరువులు ఉత్పత్తి కాగలవు.

పోస్ట్ ఆఫీసులలో యాంత్రీకరణ

న్యూఢిల్లీ, జనవరి 6— దేశంలోని వివిధ ప్రాంతాలలోని తపాల కార్యాలయాలలో తపాల వస్తువుల అమ్మకం త్వరగా జరపడానికి, దత్తరాల బట్వాడా త్వరితగతిన జరపడానికి యాంత్రీకరణ విధానాలు అవలంబిస్తే బాగుంటాయి

తపాల పరిశోధన, ప్రణాళికా కేంద్రం అధ్యయనాల ననుసరించి ఈ చర్య గైకొంటున్నారు.

వివిధ కార్యాలయాలలో వివిధ యంత్రాలను ప్రవేశపెట్టబోతున్నారు. రిజిష్టర్డు ఉత్తరాల బుకింగ్‌కి ఉపయోగించే 70 ప్రింటింగ్ యంత్రాలు తపాల స్టేషనరి విడుదల చేసే 34 స్లాట్ యంత్రాలు 36 బండిల్ టయింగ్ యంత్రాలు288 స్టాంపులు కొట్టే యంత్రాలు 105 చిల్లర ఇచ్చే యంత్రాలు, స్టాంపులపై ముద్రలు కొట్టే యంత్రాలు 200, ఎకౌంటింగ్ యంత్రాలు 355 మొదట ఏర్పాటు చేస్తారు.

కేరళలో శివాలయం నేలమట్టం

దుండగుల చర్య

కాలికట్, జనవరి 6— పాలమాట్ జిల్లా పోజకాట్టై గ్రామంలో శివాలయాన్ని మొన్న రాత్రి ఎవరో విధ్వంసం చేసినట్టు నేడిక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నాయి.

దేవాలయం గోపురాన్ని వేలపట్టం చేశారని, తులుపులను పగులగొట్టారని తెలుస్తున్నది.

శివలింగాన్ని దేవాలయంనుంచి తొలగించి దూరంగా పారవేశారట.

కేరళలో కొత్త జిల్లా ఏర్పాటు ప్రతిపాదన

కాంగ్రెస్ వైఖరి వివరించడానికి శ్రీ నిజలింగప్ప నిరాకరణ

త్రివేంద్రం, జనవరి 6— మలబార్ జిల్లాలో కొత్తగా ఏర్పాటుచేయబోతున్న మలప్పురంజిల్లా విషయంలో కాంగ్రెస్ వైఖరిని వివరించడానికి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప నిరాకరించారు.

పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఈ విషయంపై ప్రసంగిస్తూ మైనారిటీ వర్గం వారు భయపడడం సహజం మెజారిటీ వర్గం వారు ఆ భయాందోళనలను తొలగించాలని ఆయన అన్నారు.

పరిపాలనా సౌలభ్యం దృష్టితో చూసినప్పుడు జిల్లా విభజన సమంజసమేనని, రెండువర్గాలమధ్య విరోధాలు సృష్టించదగినియితే ఉచితం కాదని ఆయన అన్నారు.

(1 వ పేజీ తరువాయి)

ఉగ్రవాద కమ్యూనిస్టులు కృష్ణా, గోదావరి జిల్లాలలోని తమ "సానుభూతి పరులను" సమీకరించి, వారికి శ్రీకాకుళం జిల్లాలోని అడవులలో శిక్షణ నిస్తున్నట్టు శ్రీ అప్పన్న చెప్పాడు.

ఏజన్సీ ప్రాంతాలలో ప్రస్తుతం మకాం చేసిన ప్రత్యేక సాయుధపోలీసులు "అమాయక వ్యక్తులను నానా హింసలకు గురిచేస్తున్నారని, పోలీసులు అరెస్టుచేసిన వారిలో విజయానికి కమ్యూనిస్టులు ఎవరూ లేరని శ్రీ అప్పన్న ఆరోపించాడు.

కమ్యూనిస్టులతో అగ్రశ్రేణి నాయకులు అజ్ఞాతవాసంలోకి వెళ్ళారని, ఇంతవరకు అరెస్టు కాకుండా తప్పించుకొని తిరుగుతున్నారని శ్రీ అప్పన్న వివరించాడు.

నక్సల్‌బారీవాదుల కార్యకలాపాలను పూర్తిగా పోలీసులు అరికట్టజాలలేక పోతున్నారని, ఫలితంగా పార్వతీపురం, సోంపేట తాలూకాలలో హత్యలు, బందిపోటు దొంగతనాలు హెచ్చాయని ఆయన అన్నాడు.

భూములను, విశ్వాసపాత్ర వస్తువులను కమ్యూనిస్టులకు మాత్రమే ప్రభుత్వం పంపిణీ చేసినదని ఆయన ఆరోపించాడు.

పశ్చిమ ఆసియాలో పరిస్థితి

జోర్డాన్ రాజు హెచ్చరిక

టోక్యో, జనవరి 6—పశ్చిమ ఆసియాలో యుద్ధప్రమాదం "బాల్కన్ తీవ్రమైన"దని, జోర్డాన్‌రాజు హుస్సేన్ నిన్న హెచ్చరించాడు. ప్రపంచ శాంతి ప్రయోజనాలదృష్ట్యా పశ్చిమాసియా పరిస్థితిని జాగరూకతతో పరిశీలించవలసిందిగా అగ్రరాజ్యాలకు ఆయన విజ్ఞప్తిచేశాడు.

లెబనాన్ ప్రెసిడెంట్ చార్లెస్ హెలూతో చర్చలు జరిపే నిమిత్తం రాజు హుస్సేన్ ఇక్కడ ఆగాడు. రాజు హుస్సేన్ వైద్య చికిత్స పొందే నిమిత్తం లండన్ వెడుతున్నాడు.

పశ్చిమ ఆసియాలో పరిస్థితి మరింతగా విషమిస్తే ప్రపంచ శాంతికి ప్రమాదం వాటిల్లగలదని ఆయన హెచ్చరించాడు.

రైల్వేల ఆదాయంలో ఏర్పడిన లోటు

ఈ ఏడు భర్తీ కావచ్చునని శ్రీ పూనాచా వెల్లడి

ఇండోర్, జనవరి 6— గత రెండు సంవత్సరాలలోను భారతీయ రైల్వేల ఆదాయంలో ఏర్పడిన లోటు ఈఏడు భర్తీ కావచ్చునని కేంద్ర రైల్వే మంత్రి శ్రీ సి. ఎం. పూనాచా నిన్న ఇక్కడ చెప్పారు.

గత తొమ్మిది నెలల కాలంలోను రైల్వేల ఆదాయం పెరిగినదని ఇది మిక్కిలి ప్రోత్సాహకరంగా వున్నదని ఆయన చెప్పాడు.

ఇండోర్ ప్రెస్‌క్లబ్బు తరఫున జరిపిన సమ్మేళనంలో మాట్లాడుతూ శ్రీ పూనాచా పారిశ్రామిక ప్రాంతాలు కావిపోవడ రైల్వేల నిర్మాణం ఎందుకు జరపడం లేదని ప్రశ్నించగా ప్రస్తుతం రైల్వేల నిర్వహణ పూర్తిగా వాణిజ్య ప్రాతిపదికపైన జరగాలని నిర్ణయించినట్టు ఆయన చెప్పారు.

చెక్ అధ్యక్షపదవి

శ్రీ స్మార్కోవిస్కీ వివరణ

ప్రాగ్, జనవరి 6—వివాదాస్పదమైన ఫెడరల్ సభ అధ్యక్షపదవి విషయంలో ప్రభుత్వం లేక పార్టీ పంథాలు చేసే ఏ నిర్ణయానికైనా కట్టుబడి వుంటానని లోవేక్ స్మార్కోవిస్కీ గత రాత్రి రేడియోలో ప్రసంగిస్తూ చెప్పాడు.

డి. పి. మిశ్రాచే నిరాహార దీక్షవిరమణ

రీవా, జనవరి 6— మధ్యప్రదేశ్ అసెంబ్లీలోని ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ ద్వారికా ప్రసాద్‌మిశ్రా మొన్న ప్రారంభించిన నిరాహారదీక్ష నిన్న సాయంత్రం ఇక్కడ విరమించారు.

ఆయనతోపాటు దీక్ష సాగిస్తున్న మరొక 30 మంది కాంగ్రెసువాదులు కూడా దీక్ష విరమించారు.

పోలీసు ఉద్యోగులకు గాయాలు

రత్లాం, జనవరి 6—దీక్ష విరమణ అనంతరం బహిరంగసభలో ప్రసంగించి శ్రీడి.పి. మిశ్రా రెస్ట్‌హౌస్‌కు తిరిగి వస్తుండగా కొందరు దుండగులు అల్లరిచేయ ప్రయత్నించిన సందర్భంలో పోలీసులు జోక్యం చేసుకొన్నప్పుడు జరిగిన పర్యవసానంలో ముగ్గురు సబ్-ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు కానిస్టేబుల్స్ గాయపడినట్టు తెలుస్తున్నది.

ఈ సందర్భంగా 15 మంది వ్యక్తులను అరెస్టు చేశారు. జిల్లా మేజిస్ట్రేట్ 144వ సెక్షన్ విధిస్తూ ఉత్తరువు జారీచేశారు.

ఈ అల్లర్ల వెనుక వున్న దుష్టశక్తులను కనుగొనే నిమిత్త దర్యాప్తు జరుపుతున్నట్టు కలెక్టర్ ముదలియార్ తెలిపారు.

చంద్రప్రతాప్ తివారీ ప్రకటన

రత్లాంలో జరిగిన సంఘటనలకు ఉప ముఖ్యమంత్రి వి. కె సక్లేచా బహిరంగంగా సంతాపాన్ని చెప్పుకొనాలని కోరుతూ అసెంబ్లీలోని వి. ఎస్. పి. నాయకుడు శ్రీ చంద్రప్రతాప్‌తివారీ ఒక ప్రకటన చేశారు.

ఈ సంఘటనల వెనుక జనసంఘం, ఆర్. ఎస్. ఎస్. తోక్యం వున్నట్టు ఆయన ఆరోపించారు.

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసు అధ్యక్షుని నామినేషన్

కలకత్తా, జనవరి 6— పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ప్రతాప్ చంద్రచందర్ మధ్యంతరం ఎన్నికలలో పీల్బా నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి నేటి ఉదయం తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

రష్యన్ నాయకులతో భారత ప్రధాని చర్చలు

మాస్కో, జనవరి 5—

భారతీయ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి లండన్ వెడుతూ నేడు మాస్కోవచ్చారు.

అమెకు విమానాశ్రయంలో ఉప ప్రధాని కిరిల్ మజూరోవ్, నికొలాయ్ బైబకోవ్‌లు స్వాగతం యిచ్చారు.

రష్యన్ నాయకులతో ప్రధాని సంప్రతింపులు

మాస్కో విమానాశ్రయంలో అగిన కొద్ది సేపటిలోనే ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రష్యన్ నాయకులతో పశ్చిమ ఆసియా, ఇతర అంతరాతీయ వ్యవహారాలను గురించి సంప్రతింపులు జరిపారు.

శ్రీమతి ఇందిరాగాంధి పత్రికల వారితో మాట్లాడుతూ సంప్రతింపుల వివరాలు వెల్లడించడానికి నిరాకరించారు. అయితే ఇండో-పాక్ సంబంధాలను గురించి చర్చించలేదని ఆమె మాత్రం చెప్పలేదు.

సోవియెట్ ఉప ప్రధాని కిరిల్‌మజూరోవ్‌తో పాటు ఉప్రధాని, ప్రభుత్వ ప్రణాళికా సంఘం చైర్మన్ నికొలాయ్ బైబికోవ్, విదేశ ఆర్థిక వ్యవహారాల కమిటి చైర్మన్ వెసెలోవ్ స్కచ్‌కోవ్ కూడా పాల్గొన్నారు.

వెసెలోవ్ సంప్రతింపులలో పాల్గొనడం దృష్ట్యా ఆర్థిక వ్యవహారాలు ప్రస్తావనకు వచ్చి వుంటాయని భావిస్తున్నారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విదేశ పర్యటనల సందర్భంలో తరచు మాస్కోలో ఆగడం పరిపాటి. ఆమెకు ప్రధాని కోసిగిన్ స్వాగతం యిస్తూవుండేవారు. అయితే నేడు ప్రధాని కోసిగిన్ మాస్కోలో లేరని, పర్యటనలో వున్నారని అధికారులు వెల్లడించారు.

ప్రధాని లండన్ ఆగమనం

లండన్, జనవరి 5— కామన్‌వెల్త్ నుంచి వైదొలగాలని తమ దేశం భావిస్తున్నట్టు వచ్చిన వార్తలను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ ఖండించారు.

ఇండియానుంచి బయలుదేరే సందర్భంలో పత్రికా గోష్ఠిలో తాను చేసిన ప్రకటనను పొరపాటుగా చిత్రించినట్టు ఆమె ఇక్కడకు రావడంతోనే వివరించారు.

ఘనస్వాగతం

లండన్ విమానాశ్రయంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి ఘనస్వాగతం లభించింది.

అసంఖ్యాకంగా భారతీయులు ఆమెకు పుష్పమాలలు సమర్పించి స్వాగతం చెప్పారు.

రక్షణ ఒప్పందం : ప్రధాని ప్రాతికూల్యం

ఆస్ట్రేలియా, బ్రిటన్, మలేసియా, న్యూజిలాండ్, సింగపూర్‌ల రక్షణ వ్యవస్థను ఏర్పాటుచేయాలనే ప్రతిపాదనపట ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రాతికూల్యం వ్యక్తపరచారు.

రక్షణ స్థావరాలు ఏర్పాటు ఉద్రిక్తతను పెంచగలవని కూడా ఆమె అన్నారు.

కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో రొడీషియా వంటి ఒకే ఒక సమస్య చర్చించడం జరగరాదని, పెక్కు సమస్యలపై సంప్రతింపులు జరగాలని ప్రధాని సూచించారు.

కాశ్మీర్ సమస్య

పాక్ విదేశాంగ మంత్రి వివరణ

కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో కాశ్మీర్, పరకాబరాడ్ సమస్యల పరిష్కారం చేయవలసిన ఆవశ్యకతను గురించి ప్రస్తావించడం జరగగలదని పాక్ విదేశాంగ మంత్రి అర్షద్ హుస్సేన్ తెలిపారు.

లండన్ బయలుదేరి వెళ్ళడానికిముందు పత్రికల వారితో మాట్లాడుతూ ఇండియా ప్రధానితో ఇష్టాగోష్ఠి సమావేశం ఏర్పాటుకు తర్యలు గైకొనలేదని కూడా ఆయన పేర్కొన్నారు.

శివకాశి ప్రేలుడు

మృతుల సంఖ్య 22 కు పెరుగుదల

మదురై, జనవరి 5— శివకాశి ప్రేలుడు ప్రమాదంలో నేడు మరొక ఇద్దరు మరణించడంతో మొత్తం 22 మంది దుర్మరణం పాలయ్యారు.

మరొక ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

ముజఫర్‌పూర్‌లో ఉగ్రవాదుల పోస్టర్లు

ముజఫర్‌పూర్, జనవరి 6—"ఎన్నికలు వట్టిదగా", "నక్సల్‌బరీ జిందాబాద్" "రక్తపాతంతో కూడి విప్లవం జిందాబాద్" అన్న నినాదాలు ఎర్రసిరాతో వ్రాయబడిన పోస్టర్లు నిన్న ఇక్కడి వీధులలో ప్రత్యక్షమయినాయి.

ఉగ్రవాదులు రహస్య సమావేశాలు జరిపి ఒక సంఘంగా ఏర్పడడానికి ప్రయత్నాలు సాగిస్తున్నట్టు తెలుస్తున్నది.

గుంటూరు జిల్లా విభజన ప్రతిపాదన

కొత్త జిల్లాలో ఒంగోలు తాలూకానుమాత్రమే చేర్చాలని శ్రీ జి. వెంకటరెడ్డి సూచన

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి") హైదరాబాద్, జనవరి 6—

ప్రభుత్వం సూచించిన రీతిలో గుంటూరుజిల్లా రెండుగా విభజన ప్రతిపాదనను శాసనసభ్యులు శ్రీ జి వెంకటరెడ్డి నేడు తీవ్రంగా వ్యతిరేకించారు. కొత్తజిల్లాలో ఒంగోలు తాలూకాను మాత్రమే చేర్చాలని ఆయన సూచించారు.

జిల్లా పునర్వ్యవస్థీకరణకు కొన్ని సూచనలు చేస్తూ ఒక మెమొరాండాన్ని రేపు గుంటూరు రానున్న రెవిన్యూబోర్డు మొదట పక్షానికి శ్రీ వెంకటరెడ్డి సమర్పించ నున్నారు.

రెవిన్యూ పర్కాలను అసెంబ్లీ నియోజక వర్గాలను మార్చుచేయరాదని, అంతేకాకుండా జిల్లా విభజన కారణంగా పంచాయతీ సమితులలో ఎట్టి పెద్దమార్పులు చేయరాదని శ్రీ వెంకటరెడ్డి ఆ మెమొరాండంలో సూచించారు.

పునర్వ్యవస్థీకరణపై అదనంగా ఎట్టి వ్యయం చేయరాదని కూడా ఆయన కోరారు.

గుంటూరునుంచి ఒంగోలు, కర్నూలు నుంచి మార్కాపురం, గిద్దలూరు, నెల్లూరు జిల్లాలనుంచి వికిరిపర్చి, ఒకగిరి, కందుకూరు తాలూకాలతో కొత్తజిల్లాను "గుంట్లకమ్మ జిల్లా" గా నామకరణం చేయాలని ఆయన కోరారు. కొత్తజిల్లా జనాభా 16 లక్షలమేరకు వుండగలదని ఆయనఅన్నారు.

ప్రత్యామ్నాయంగా బాపట్ల తాలూకా నుంచి చీరాల, పంతరావూరు పర్కాలను, నర్సరావుపేట తాలూకాలోని మార్టూరు, గొట్టిపాడు పర్కాలను విభజించాలని ఆయన సూచించారు.

శివకాశి ప్రేలుడు

మృతుల సంఖ్య 22 కు పెరుగుదల

మదురై జనవరి 5— శివకాశి ప్రేలుడు ప్రమాదంలో నేడు మరొక ఇద్దరు మరణించడంతో మొత్తం 22 మంది దుర్మరణం పాలయ్యారు.

మరొక ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

'గాంధేయ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలి'

హైదరాబాద్‌లో 'గాంధి దర్శన్' ఎగ్జిబిషన్‌కు ప్రారంభోత్సవం చేస్తూ గవర్నర్ ఉద్బోధ

"గాంధీజీని మరవడం, మనలను మనమే మరచినట్టు" కాగలదని మంత్రి శ్రీ జె. వి నరసింగరావు ఉద్ఘాటన

("ఆంధ

మూడు కాల్వల ఆయకట్టు రైతులకు 3 కోట్ల ఋణం

వచ్చే ఏప్రిల్ నుంచి ఇవ్వనున్నట్టు హుజూరునగరు బ్యాంకి ప్రెసిడెంటు వెల్లడి

హుజూరునగర్, జనవరి 6—

నాగార్జునసాగరు లాల్‌బహదూర్ కాల్వ 11, 12, 13 బ్లాకుల భూమి బాగుసేతకై వచ్చే ఏప్రిల్ నుంచి మూడు కోట్ల రూపాయలను ఋణాలుగా పంపిణీ చేయగలరని మొన్న ఇక్కడ జరిగిన నల్లగొండ జిల్లా హుజూరునగర్ సహకార భూమి తనఖా బ్యాంకి వార్షిక సర్వసభ్య సమావేశంలో బ్యాంకి అధ్యక్షులు శ్రీ కె. చెన్నయ్య వెల్లడించారు.

ఎకిమిది తొమ్మిది, పదవ బ్లాకుల కింద వున్న 33 గ్రామాలలో ఇప్పటివరకు రు.17½ లక్షలనుఋణాలుగావంపిణీ చేసినట్టు ఆయన తెలుపుతూ, వచ్చే మూడునెలలలో సుమారు 10 లక్షల రూపాయలు పంపిణీ చేయగలరని వివరించాడు.

1965లో భూమితనఖాబ్యాంకిని స్థాపించి, ఎట్టి అవకతవకలు లేక సర్వతోముఖాభివృద్ధిగాంచడానికి కార్యనిర్వాహక వర్గం సభ్యులు చేస్తున్న కృషిని డైరెక్టరు శ్రీ వి. పాపిరెడ్డి వివరించారు

నాగార్జునసాగరు ప్రాజెక్టు స్కీము కింద ట్రాక్టరు కొనుగోలు కమిత్తం రు 25 వేల నుంచి రు 30 వేలకు పెంచుతూ ప్రభుత్వం ఆమోదం పొందడం అవసరమని డైరెక్టరు శ్రీ ఎన్. వి. రామారావు చేసిన ప్రతిపాదన ఆమోదించారు.

సాగరు స్కీముకింద వ్యక్తిగత అప్పు పరిమితిని రు. 15 వేల నుంచి రు. 20 వేలకు పెంచవలసిందిగా సమావేశం ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించినది.

అప్పు పొందే రైతుపేరిట పాస్‌బుక్ తెరవడం అత్యవసరమన్న బ్యాంకి డైరెక్టరు శ్రీ కె.వి. రెడ్డి విజ్ఞప్తిని సమావేశం ఆమోదించినది.

కార్యదర్శి శ్రీ బి బాలరాజు సమర్పించిన నివేదికలను ఆమోదించారు.

నిర్ణీత సమయానికి రు. 72 వేల ఋణాలు వసూళు చేసినందుకు కేంద్ర బ్యాంకి ఇచ్చిన నగదు బహుమతిని సూరు వైజరు శ్రీ మూర్తి, శ్రీసత్యనారాయణరాజు, శ్రీ సైదులుకు హుజూరునగరు సమితి అధ్యక్షులు శ్రీ ఆర్. విశ్వనాథం బహూకరించారు.

విజయవాడలో కాంగ్రెసు కార్యకర్తల కార్యాలయం

నాయకులలో సమైక్యతను పెంపొందించడానికి కృషి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 6— విజయవాడ కాంగ్రెసు కార్యకర్తల కార్యాలయానికి నేటి ఉదయం కొత్తపేటలో శ్రీ రాంపిళ్ళ సూర్యనారాయణ ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ తమ్మెన ముత్యాలు కాంగ్రెసు ఎజండాన్ని ఆవిష్కరించారు.

శ్రీ విన్నా రామలింగేశ్వరరావు గాంధీ, నెహ్రూజీ ఛాయాచిత్రాలను ఆవిష్కరించారు.

కార్యకర్తల సమావేశానికి శ్రీ పోతిన చిన్న అధ్యక్షత వహిస్తూ, స్వర్గీయ రాయన రాములు సేవాధిరతిని కొనియాడి, ఆయన ఛాయాచిత్రానికి పుష్పమాల వేశారు.

కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ ఏకోన్ముఖంగా పనిచేసి ఎట్టణంలో కాంగ్రెసు నాయకులలో సమైక్యతను పెంపొందించడానికి కార్యకర్తలు కృషి చేయగలరని ఆయన అన్నారు.

శ్రీయుతులు ఆసకిరామయ్య, ఎ. నరసింహారావు, దళవాయి సుబ్బరామయ్య ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీయుతులు పొట్లూరి సింహాచలం, భోగవల్లి వెంకటస్వామి బాల బాలికలకు పండ్లు, మిఠాయిలు పంచిపెట్టారు.

ఆధ్యాత్మిక పునరుజ్జీవన కేంద్రం

విజయవాడ, జనవరి 6— మహాసమాధి-యోగి-సిద్ధ-అతీంద్రియ ధ్యానయోగం పొందినవారి తొలి సమావేశం నేడిక్కడ శ్రీ దుర్గాభవన్ హాలులో జరిగింది.

అతీంద్రియ ధ్యానయోగం పొందిన డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావు ఈ సభకు అధ్యక్షత వహించారు.

అతీంద్రియ ధ్యానయోగంలో సభ్యులు తమ అభిప్రాయాలను పరస్పరం తెలుసుకొన్నారు. అంతఃకరణంలో ఆనందం పొందామని, సాధన చాలా సులభమైనందున దానిని కొనసాగించడంతో ఎట్టి నష్టం లేదని సభ్యులు తెలియచేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆధ్యాత్మిక పునరుజ్జీవన ఉద్యమ కేంద్రానికి శ్రీ కె. వి. గోపాలరావు అధ్యక్షులుగా, శ్రీ సిహెచ్. మోహనరావు కార్యదర్శిగా ఆడిహాక్ కమిటీని ఎన్నుకొన్నారు. ఈ కిందివారు సభ్యులుగా నియమితులయ్యారు శ్రీయుతులు డాక్టరు టి.వి.ఎస్. చలపతిరావు, సి. కృష్ణారావు, పరా వాసు దేవ్, ఎ. శాయిబాబు సిహెచ్. వీరన్న,

నల్లగొండ మున్సిపల్ ఉపాధ్యక్షునిపై విశ్వాస రాహిత్య తీర్మానం

ఉపాధ్యక్షుడు మినహా ఎవరు హాజరుకాని స్థితి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నల్లగొండ జనవరి 6— నల్లగొండ పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ వై. పురుషోత్తంరెడ్డికి వ్యతిరేకంగా ప్రతిపాదించబడిన విశ్వాస రాహిత్య తీర్మానాన్ని చర్చించడానికి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు ఏర్పరచిన సమావేశానికి శ్రీ పురుషోత్తంరెడ్డి తప్ప ఎవరూ హాజరుకాలేదని తెలుస్తున్నది.

ఉపాధ్యక్షునిపట్ల విశ్వాస రాహిత్య తీర్మానాన్ని నల్లగొండ మున్సిపల్ కాంగ్రెసుపార్టీ నాయకులు డాక్టర్ సుదర్శనం ప్రతిపాదించవలసి వుంది.

ఈ పురపాలక సంఘంలో 20 మంది సభ్యులు వున్నారు.

రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ కొంతసేపు వెచిచూడి అనంతరం తీర్మానం చెల్లదని ప్రకటించారు.

నల్లగొండ మునిసిపల్ కౌన్సిల్‌లో కాంగ్రెసు పార్టీదే అధిక్యం.

నల్లగొండ జిల్లా గ్రామంలో ప్రేలుడు : ఒకని దుర్మరణం

హైదరాబాద్, జనవరి 6— ఇటీవల నల్లగొండ జిల్లా గుడిపాటిపల్లి గ్రామంలో రాళ్ళను ఎగుమతిచేయడానికి బావిలో వుంచిన ప్రేలుడు పదార్థం ప్రేలినందున ఒక కార్మికుడు మరణించినట్టు విన్నపోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఆ పనిలో నేవున్న మరికొందరు పనివారు ప్రమాదం నుంచి తప్పించుకొన్నారు.

సభలు — సమావేశాలు

సంచార, విముక్తి జాతులు

విజయవాడ, జనవరి 6— ఆంధ్రప్రదేశ్ ఆదివాసి, సంచార, విముక్తి జాతులవారి మహాసభ ఐదవతేదీ పాయంత్రం ఆదుగంటలకు ఇక్కడి గాంధినగరం హిందు హైస్కూలులో కాసన సభ్యులు, జిల్లా కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ రేపాల బుచ్చి రామశేషయ్య శ్రేష్ఠి అధ్యక్షతన జరుగుతుంది. మంత్రి శ్రీ నీలం సిద్ధారెడ్డి సభను ప్రారంభిస్తాడు.

గుంటూరులో ఫ్రెంచి భాషా బోధన

ఇంటర్నేషనల్ క్లబ్బు యోచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, జనవరి 6— స్థానిక ఇంటర్నేషనల్ క్లబ్బువారి రెండవ వార్షిక సమావేశం రెడ్‌క్రాసు హాల్‌లో మొన్న జరిగినది. నూతన సంవత్సరానికి ఈ కింది కార్యనిర్వాహకవర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ జి. హనుమంతనాయుడు, వైస్ చైర్మన్: శ్రీ గుడివాడ పుల్లారావు, కార్యదర్శి: శ్రీ దుడ్డు మోహనరావు, సంయుక్త కార్యదర్శులు: శ్రీ కోట రామచంద్రరావు, కుమారి నన్నపనేని మంగాదేవి.

డైరెక్టరు: సర్వశ్రీ ఎం. వెంకట్రావు, రావూరి లక్ష్మీనరసింహారావు, త్రిపురమల్లు లక్ష్మయ్యగుప్త.

కార్యవర్గం సభ్యులు: శ్రీయుతులు అమరా వీరవెంకటేశ్వరరావు, బక్కల వెంకటరామారావు, వ్రతి వెంకటనారాయణ, దామరాజు వెంకట హనుమంతరావు, పెనుగొండ రామారావు, కొత్తమాసు నారాయణరావు, తూనుగుంట్ల షణ్ముఖేశ్వరరావు, వేమూరి వెంకటేశ్వరరావు.

కార్యదర్శి శ్రీ మోహనరావు క్లబ్బు పురోభివృద్ధిని వివరిస్తూ నూతన సంవత్సరంలో ఫ్రెంచి భాష బోధన తరగతులను ఏర్పాటుచేయగలమని, సంక్రాంతికి జర్మన్ దేశపు బొమ్మల ప్రదర్శన జరగగలదని చెప్పారు.

శిల్పికి సన్మానం

గుంటూరు, జనవరి 6— ఇక్కడి శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో శ్రీ శ్రీనివాస జీవిత చరిత్రను మలచిన శిల్పి శ్రీ నాలి గుడుమూర్తి యానప్‌ను ఇటీవల దేవాలయం ఆవరణంలో దేవాలయట్రస్టీ శ్రీ చిలంకూరి వెంకట కోటరత్నం అధ్యక్షతన సన్మానించారు.

శ్రీ అయితా బాలకోటయ్య సన్మాన పత్రాన్ని సమర్పించారు. శ్రీ అన్నా కోటయ్య, శ్రీ పాశం వెంకటేశ్వరరావు, శ్రీ దామరాజు పుండరికాక్షరావు శిల్పి శిల్ప కళానిపుణతను శ్లాఘించారు.

ఎండోమెంటు బోర్డు డిప్యూటీ కమిషనరు శ్రీ జి. టి. నాయుడు శిల్పిని కొనియాడుతూ, "శిల్పకళా ప్రవీణ" బిరుదును, యోగ్యతా పత్రాన్ని ఇచ్చి గౌరవించారు.

హరిజనహాడకు విద్యుద్దీపాలు

గుంటూరు, జనవరి 6— గాంధీజీ శతజయంతి సందర్భంగా ఇటీవల నారాకొడూరు హరిజనవాడలో విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం జరిగినది. సభకు శ్రీ బి. వి. శేషయ్య అధ్యక్షత వహించారు. బి. డి. ఓ. శ్రీ ఎం. శ్రీనివాసరావు మాట్లాడారు.

ఇండ్ల స్థలాలు

గుంటూరు, జనవరి 6— గాంధీజీ శతజయంతి సంవత్సరం సందర్భంగా ప్రతిపాదుకు దగ్గరలో వున్న కొప్పర్రులో ఇటీవల గుంటూరు జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ మేదూరి నాగేశ్వరరావు 85 హరిజన కుటుంబాలకు ఇండ్లస్థలాల పట్టాలిచ్చారు. ముందు ఏర్పడనున్న హరిజనవాడ పునరాగార్థం ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి కూడాఆయన శంకుస్థాపన చేశారు. సభకు సమితి ప్రెసిడెంటు శ్రీ గుంటుపల్లి సూర్యనారాయణ అధ్యక్షత వహించారు.

శ్రీ బత్తిన క్యాంబాబు తమ తాత శ్రీ పురుషోత్తం పేర హరిజనవాడలో దావిని త్రవ్వించడానికి వాగ్దానం చేశారు. ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి హరిజనులు కుటుంబానికి 25 రూపాయలు ఇవ్వగలమని తెలియజేశారు. శ్రీ చెట్టి కోటేశ్వరరావు వందన సమర్పణంతో కార్యక్రమం ముగిసినది.

యాత్రాసప్తాహం

గుంటూరు, జనవరి 6— జిల్లా సమాచార కేంద్రంలో జరిపిన యాత్రావారోత్సవాలకు అమెరికన్ సాంస్కృతిక కేంద్ర డైరెక్టరు శ్రీ సి. జనార్దనం అధ్యక్షత వహించారు.

సభలో సర్వశ్రీ బండా కోటేశ్వరరావు, ఎం. వెంకట్రావు, శ్రీమన్నారాయణ, రామమోహనరావు, ఎం. రామలింగేశ్వరరావు మాట్లాడారు. శ్రీ ఎం. గోపాలకృష్ణమూర్తి తొలుత స్వాగతం పలికారు.



గాంధీజీ శతజయంతి సంవత్సరం సందర్భంగా గుంటూరుజిల్లా పత్తిపాడు సమితి కొప్పర్రు గ్రామంలో హరిజనులకు ఇండ్ల స్థలాల పట్టాలను పంచుతున్న జిల్లా పరిషత్ చెయిర్మన్ శ్రీ మేదూరి నాగేశ్వరరావు

పంచాయతీల అభివృద్ధి పనుల నిర్వహణలో జాప్యం

కృష్ణాజిల్లాలో ఎదుర్కొంటున్న సమస్యలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) పామర్రు, జనవరి 6—

కృష్ణాజిల్లా పంచాయతీలలో అభివృద్ధి పనులు జరగకుండా ఆగిపోతున్నట్టు, పంచాయతీలవారు ఎక్కువ వ్యయ ప్రయాసలకు లోనవుతున్నట్టు తెలుస్తున్నది.

ఎస్టిమేట్ల మొత్తం అయిదు వేల రూపాయల వరకు పంచాయతీల పనులు సూపర్‌వైజర్లు కొలతలు వేయడం, చెక్ మెజరుమెంట్సు చేయడం లోగడ జరుగుతున్నది. అయిదువేల మొత్తం దాటినప్పుడు ఆపనికి అసిస్టెంటు ఇంజనీరు చెక్ మెజర్ మెంటు చేసేవారు.

ప్రభుత్వం ఇటీవల సూపర్‌వైజర్లకు అసలు చెక్ మెజర్‌మెంటు అధికారాన్ని పూర్తిగా రద్దుపరచి, ప్రతి రూపాయి పనికి అసిస్టెంటు ఇంజనీరు చెక్ మెజర్ మెంటు చేసే పద్ధతిని ప్రవేశపెట్టినది.

ఈ పద్ధతివల్ల పంచాయతీ పనులు జరగక కుంటుపడుతున్నట్టు తెలుస్తున్నది.

కృష్ణాజిల్లాలో సుమారు 1,200 పంచాయతీలు వున్నాయి. ఇందుకు జిల్లాకు ముగ్గురు అసిస్టెంటు ఇంజనీర్లు వున్నారు.

వీరు జిల్లా పరిషత్తు పనులు, సమితి పనులను పర్యవేక్షిస్తూ, జిల్లాలోగల దాదాపు 1,200 పంచాయతీల ప్రతిపన్ను ఎస్టిమేటును పూర్తిచేయవలసింది కష్టసాధ్యమైన విషయమని, అసలు పనులు జరిగే అవకాశాలు కూడా లేవనిఅభిప్రాయపడుతున్నారు.

ముగ్గురు అసిస్టెంటు ఇంజనీర్లు వెయ్యికి పైగా గల పంచాయతీల పనులు చెక్ మెజర్‌మెంటు చేయడం కష్టమని. పంచాయతీ పనులు జరుగక స్థగితమైపోతాయని భావిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు పురాలోచించి తగిన ప్రత్యామ్నాయ చర్యలను వెంటనే తీసుకోవలసిన పామర్రు పంచాయతీ సర్పంచ్ శ్రీ తమ్మా అప్పిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

కాకినాడలో కావ్యావిష్కరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, జనవరి 6— నూతన సంవత్సరం ప్రారంభం రోజున జనసంబంధశాఖవారి కార్యాలయం ఆవరణంలో శ్రీ సోమంచి సూర్యనారాయణశర్మ రచించిన "ఆంధ్ర మేఘదూతము" గ్రంథావిష్కరణ జరిగింది. "అర్షవిద్యాభూషణ" శ్రీ జటావల్లభుల పురుషోత్తం సభకు అధ్యక్షత వహించారు.

శ్రీమాన్ శ్రీ భాష్యం అప్పలాచార్యులు గ్రంథాన్ని ఆవిష్కరించారు. శ్రీ జి. నాగేశ్వరరావు సదస్యులను ఆహ్వానించారు.

గ్రంథ కర్త శ్రీ శర్మను సన్మానించి 'కవిశేఖర' బిరుదును ప్రదానం చేశారు.

సర్వశ్రీ పోచిరాజు శేషగిరిరావు, రామకృష్ణ భరద్వాజ, మండలిక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శ్రీ శర్మ పాండిత్యాన్ని ప్రశంసించారు.

భారత మాతృ స్వరూపాన్ని ఏది ఎలా ఉందనో వివరించేవిగా "మేఘదూతం" కనబడడంచేత తాము దానిని తమ రచనకు అనువాదానికి వస్తువుగా ఎన్నుకొన్నామని శ్రీ శర్మ అన్నారు.



తిరుపతి ప్రాంతీయ యాత్రిక సమాచార కేంద్రంలో జరిగిన యాత్రా వారోత్సవాల సందర్భంలో ప్రసంగిస్తున్న ప్రముఖ రచయిత శ్రీ ఆచంట జానకిరామ్, ఆయన ప్రక్క మునిసిపల్ చెయిర్మన్ శ్రీ పి. ఎస్. గురవారెడ్డినికూడా చూడవచ్చు

"బౌద్ధమతం కాదు, అదొక ధర్మం, ఒక దర్శనం"

గుంటూరు సాహితీ సదస్సులో శ్రీ హనుమంతరావు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, జనవరి 6—ఇటీవలఇక్కడ జరిగిన సాహితీ సదస్సు సమావేశంలో శ్రీ బి. ఎస్. ఎల్. హనుమంతరావు "బౌద్ధ ధర్మం" అనే అంశం గురించి ప్రసంగించారు.

"హిందువులం అనేది మతం పరంగా వాడుతున్నాము ఒకయుగంలో బౌద్ధమతం కూడా బాగా విస్తరించింది. ఇంచుమించు రెండు విరోధంగానే ఉన్నాయి. హిందు మతానికి పునాదులుగాఉన్న వర్ణధర్మాలను బౌద్ధమతం విరాకరించినది. హిందుమతంలో ఇదికూడా ఒక శాఖ అని అంటాయి. కాని తగిన ఆధారాలులేవు. బౌద్ధాన్ని మతం అనడం కంటె ధర్మం అనటకాని, దర్శనం అనికాని అంటే బాగుంటుంది.

"క్రీస్తుకు పూర్వం ఆరవ శతాబ్దిలో పరిస్థితులు, ఆలోచనారంగం అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఒకవైపున పూజారివర్గం, రెండవవైపున రాచరికవర్గం సంఘర్షణ ఏడుతున్నాయి, మత విధానంలోనే కొత్త సామాజిక విధానంకూడా ఈ ఘర్షణ ఏర్పడినది, అనాడు ఉదయించిందే బౌద్ధ ధర్మం. మనదేశంలో బౌద్ధ గ్రంథాలేకాక చార్వాక దర్శనంకూడా సమగ్రంగా లభించడంలేదు. జన్మించినది జీవించడానికేకాని చావడానికి కాదని ప్రాచీన మానవ వాదానికి పునాదులు వేసిన వాడు చార్వాకుడు. వీరికి మానవ జీవితానికి సంబంధం కలిగించి ప్రచారం చేశాడు, చార్వాకునిది అనాత్మ సిద్ధాంతం.

"బౌద్ధయుగం వచ్చేవరకు విద్య సమాజంలో చాల తక్కువ మందికే పరిమితమై ఉండేది అనాడు గురుకుల విద్యా విధానం ఉంటే బౌద్ధయుగం వచ్చిన తరువాత వర్ధిల్లక్షణ లేవి, విశ్వవిద్యాలయాలు రూపొందాయి. సమతా భావాన్ని ప్రచారంచేసి విద్యను, జ్ఞానాన్ని అందరికీ అందించడానికి బౌద్ధులు కృషిచేశారు, అంతేకాదు రాకీజయ వైజాత్యాన్నికూడా కలిగించారు. అనేక జాతుల మధ్యవున్న వైషమ్యాలను తొలగించి సమైక్యతను బౌద్ధంసాధించినది" అని ఆయన అభిభాషించారు.

తొలుత, అతిథేయులు శ్రీ బాచిన సుబ్బారావు స్వాగతం పలికారు.

సభాధ్యక్షులు "తెలుగులెంక" శ్రీ తుమ్మల సీతారామమూర్తి ప్రసంగిస్తూ, "బుద్ధునికి అన్యాయం చేశాము, ఆ మతాన్ని విదేశాలకు తరిమి వేశాము. అది ఉందంగింది, వికసించిందగింది, మానవతావాదమే బౌద్ధం. సమాజంకోసం బుద్ధుడు సేవ చేశాడు, ఒకతెగ బాగుపడినంత మాత్రాన దేశం బాగుపడదని తెలిపిన ప్రతివాని క్షేమంకోసం బుద్ధుడు పాటుపడినాడు. హెచ్చు తగ్గులు సమసిపోవాలని మానవతావాదాన్ని ప్రవేశపెట్టినాడు" అని పేర్కొన్నారు.

సర్వశ్రీ బోడేపూడి శ్రీరాములు, బొద్దులూరి నారాయణరావు, ధనికుల వెంకటేశ్వరరావు, బి. వి. నరసింహారావు, దుసానా లక్ష్మీనారాయణవర్మ స్వీయకవితలను వినిపించారు.

కార్యదర్శి శ్రీ కొల్లా శ్రీకృష్ణారావు వందన సమర్పణం చేశారు.

బ్రహ్మశ్రీ గోపాలకృష్ణ భాగవతులవారి పర్యటన

హైదరాబాద్, జనవరి 6— బ్రహ్మశ్రీ గోపాలకృష్ణ భాగవతులవారు ఈనెల ఆదు, ఏడు తేదీలలో తెనాలి తాలూకా అనంతవరం, ఎకిమిదవ తేదీన కొల్లూరు, తొమ్మిది, పది తేదీలలో పొన్నూరు గ్రామాలకు విచ్చేస్తారు.

వీరు రామదాసు, త్యాగరాజ కీర్తనలు, తుకారాం, సూరదాసు మొదలైనవారి అభంగములను గానంచేస్తూ పాదయాత్రలు సాగిస్తున్నారు.

శ్రీకాకుళం జిల్లాలో తుపాను బాధలు

సోంపేట సభలో రాష్ట్ర రెవిన్యూ మంత్రికి పలువురు వివరణ

సోంపేట, జనవరి 6— ఇటీవల తుపాను దెబ్బవలన ప్రజలు పడుతున్న బాధలను వివరిస్తూ రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజుకు మందస సమితి అధ్యక్షులు శ్రీ బి. భానుమూర్తినాయుడు ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

సోంపేట స్వతంత్ర పార్టీ అధ్వర్యంలో నిర్వహించబడిన బహిరంగ సభలో శ్రీ వి. బి. రాజు ప్రసంగించారు.

శ్రీ సిమ్మా జగన్నాథం అధ్యక్షత వహించారు.

శ్రీ డి. వీరయ్యవర్మ మంత్రికి స్వాగత పత్రం సమర్పించారు.

శ్రీ భానుమూర్తి ఒక విపతి పత్రం సమర్పిస్తూ, ప్రజలు తుపానువలన పడినబాధలను వివరిస్తూ, నివారణకు గైకొనవలసిన చర్యలను సూచించారు.

నిరుద్యోగులైన వేలాది ప్రజలకు పనులు చూపించవలసిన అవసరంపై ఉద్ఘాటిస్తూ, ప్రభుత్వం ప్రకటించిన విధానాలకు విరుద్ధంగా పెక్కు గ్రామాలలో సహాయక చర్యల విషయంలో పక్షపాతం చూపుతున్నారని అన్నారు.

దుర్భిక్ష పీడిత ప్రాంతాలలో భూమిశిస్తు వసూలుచేస్తున్నారని, ప్రొక్యూర్‌మెంట్‌ను నిర్బంధం చేస్తున్నారని, ప్రజలు అసంతృప్తికి, ఇబ్బందులకు గురిఅవుతున్నారని శ్రీ సిమ్మా జగన్నాథం మంత్రికి తెలియజేశారు.

ఇక్కడి తాలూకాలో సంభవించిన తుపాను నష్టం గురించి శ్రీ ఎస్. రాములు మాట్లాడారు.

మంత్రి శ్రీ వి. బి. రాజు సమాధానం చెబుతూ, శ్రీకాకుళం జిల్లా తుపాను నష్టాన్ని ప్రభుత్వం ఏమరువలేదని, రాష్ట్ర ప్రభుత్వ సామర్థ్యాన్ని మించిన సహాయ కార్యక్రమాలలో వేలిని లోటు చేయదని అన్నాడు.

శ్రీ గొతు లచ్చన్న వందన సమర్పణ చేశారు.

రసనాలయ కళా పరిషత్తు

కొవ్వూరులో స్థాపన

కొవ్వూరు, జనవరి 6— పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరులో ఒకటవ తేదీన రసనాలయ కళాపరిషత్తును స్థాపించారు. ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

అధ్యక్షులు: శ్రీ పుప్పాల నరసింహమూర్తి. ఉపాధ్యక్షులు: శ్రీ రంగావధులు ధృవుడు. కార్యదర్శి: శ్రీవాడ్రేవు గవర్రాజు. సహాయ కార్యదర్శి: వేదుల చంద్రశేఖరం, కోశాధికారి: శ్రీ చామర్తి సుందర కృష్ణారావు.

కార్యవర్గసభ్యులు: శ్రీ యుతులు వెలిచేటి ఉమామహేశ్వరరావు, గంధం వెంకటేశ్వరరావు, బి. ఎస్. రాజు, జయసూర్య, అంకోలు లక్ష్మణరావు, మన్యం వీరవెంకట సత్యనారాయణ (రాజా), గాధంశెట్టి కృష్ణమూర్తి, టి. ఎస్. ప్రకాశరావు

సంస్థ ప్రారంభోత్సవం సభలో శ్రీ యుతులు మానాప్రగడ శ్రీ రాములు, అయిలాపయుల రామలింగం, రావూరి వెంకటేశ్వర్లు, కె. నీలయ్య, జయసూర్య ప్రభృతులు కళాసంస్థల కార్యక్రమాల గురించి ఉపన్యసించారు.

ఆకాశవాణి

బుధవారం
జనవరి 8

విజయవాడ

357. మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, ప్రసార విశేషాలు 6.10 భక్తిరంజని, 6.40 అంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పాలంపనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 హైదరాబాద్‌పలె, 7.45 హిందీపాఠం 8.15 అంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 మహిళా సమాజం, 1.30 అంగ్లంలోవార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 అంగ్లంలోవార్తలు, 6.05 ప్రాంతీయవార్తలు, 6.25 ముఖ్యప్రకటనలు 6.30 గ్రామసీమలు 7.00 తెలుగులో వార్తలు 7.15 పెద్దగుంటపాట, 8.30 చిత్రసీమ, 7.45 వైకుంఠ యాత్ర నాటిక, 9.00 అంగ్లంలో వార్తలు, 9.15 సదుపున్న చరిత్ర, 10.30 అంగ్లంలో వార్తలు, 10.35 వాతావరణం, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.45 సంకీర్తనం, 7.55 సూక్తిముక్తావళి, 8.15 అంగ్లంలోవార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 మహిళా సమాజం, 1.30 అంగ్లంలోవార్తలు, 1.40 చిత్రసీమ 1.50 తెలుగులోవార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 అంగ్లంలోవార్తలు, 6.05 ప్రాంతీయవార్తలు, 6.30 గ్రామసీమలు 7.00 తెలుగులో వార్తలు 7.15 పెద్దగుంటపాట, 8.30 చిత్రసీమ, 7.45 వైకుంఠ యాత్ర నాటిక, 9.00 అంగ్లంలో వార్తలు, 9.15 దిల్లీ నుంచి రిలే 10.30 అంగ్లంలో వార్తలు 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.55 వందేమాతరం, మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత మంజరి, 7.30 మద్రాసు ఎ వలె, 8.15 అంగ్లంలోవార్తలు, మ॥ 1.30 అంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, 6.00 అంగ్లంలోవార్తలు, 6.05 మద్రాసు ఎ వలె 6.30 సంగీతమిత నాటిక, 7.00 తెలుగులో వార్తలు, 7.15 త్యాగరాజ ఆరాధనోత్సవం 9.00 అంగ్లంలో వార్తలు. 9.15 దిల్లీ నుంచి రిలే 10.30 అంగ్లంలో వార్తలు 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

283 మీ (1060 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం 6.40 అంగ్లంవార్తలు, 6.45 సుగంధసంగీత్ 7.00 బడేగులాం అలీఖాన్‌ము॥ 2.00 చిత్రపథానే, 2.20 సుగంధసంగీత్, సా॥ 8.30 ప్రాదేశిక్ సంగీత్, 8.45 హిందీలో వార్తలు 9.00 చిత్రపథానే, 10.30 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 6.30 నేటి కార్యక్రమ వివరణ. 6.40 అంగ్లంలోవార్తలు, 7.10 గాంధి చింతనై, 7.30 పామాలై, 8.15 వాద్య సంగీతం 10.55 అంగ్లంలో వార్తలు, మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం. 1.30 చిత్రగానం, 1.40 వాద్యగోష్ఠి, సా॥ 7.30 వ్యవసాయదాడులకు, 8.00 చిత్రగానం 8.30 మల్లిపై 8.45 త్యాగరాజ ఆరాధనోత్సవము 12.00 జనగణమన. ప్రసార సమాప్తి.

మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.55 వందేమాతరం, మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు. 7.15 సంగీత మంజరి, 7.30 మద్రాసు ఎ వలె, 8.15 అంగ్లంలోవార్తలు, మ॥ 1.30 అంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, 6.00 అంగ్లంలోవార్తలు, 6.05 మద్రాసు ఎ వలె 6.30 సంగీతమిత నాటిక, 7.00 తెలుగులో వార్తలు, 7.15 త్యాగరాజ ఆరాధనోత్సవం 9.00 అంగ్లంలో వార్తలు. 9.15 దిల్లీ నుంచి రిలే 10.30 అంగ్లంలో వార్తలు 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

హుజూరునగరు తాలూకాలో చక్కెర ఫ్యాక్టరీ ఆవశ్యకత

మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డికి కోదాడు సమితి అధ్యక్షుని సూచన

కోదాడు, జనవరి 6—

నల్లగొండ జిల్లా హుజూరునగరు తాలూకాలో చక్కెర ఫ్యాక్టరీ స్థాపించవలసిన ఆవశ్యకత కలదని మొన్న రాష్ట్ర మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డికి కోదాడు సమితి అధ్యక్షులు శ్రీ కె. జితేంద్రరెడ్డి సూచించారు.

తాలూకాలో నాగార్జునసాగరు ఆయకట్టు కింద సుమారు నాలుగు లక్షల ఎకరాలు సాగవుతున్నదవి, అందులో పండుగవ భాగం చెరకు పండించడానికి అనువైన భూమి అని ఆయన వివరించారు.

శ్రీ విజయభాస్కరరెడ్డి సూర్యాపేట, కోదాడు పంచాయతీ సమితులలో నాగార్జునసాగరు ప్రధాన కాల్వ రిజర్వాయరు కింద మునిగిపోయేమామిళ్ళగూడెం, కొత్తగూడెం, కాగితరామచంద్రాపురం భూభాగాలను పరిశీలించారు.

ఈ గ్రామాల నుంచి నాగార్జునసాగరు ఎడమకాల్వ తమ్మడిలాలో కి ప్రవేశిస్తున్నది, పాలేరులో కలిసే కాల్వకు ఒకవైపున గోడ కడితే నీరు పరిసర గ్రామాలకు కమ్మి రిజర్వాయరుగా ఏర్పడగలదు.

అందులో కొత్తగూడెం గ్రామం పూర్తిగా మునిగిపోగలదు.

సూర్యాపేట తాలూకాకు చెందిన మామిళ్ళగూడెం, పిఠాపురం, శింగిరిసేనిపని, హుజూరునగరు తాలూకాకు చెందిన కాగితరామచంద్రాపురం గ్రామాలలోని 1,600 ఎకరాల భూభాగానికి ముంపు వ్యాపించగలదు.

రిజర్వాయరు కాక, కాల్వకు రెండు వైపుల గోడ నిర్మాణం చేపడితే 1,600 ఎకరాలను సాగుచేసే అవకాశం వున్నది.

ఈ స

బలిమెల ప్రాజెక్టు వ్యయం భరించే సమస్య

కంట్రోలుబోర్డు త్వరలో చర్చించనున్నట్టు ఒరిస్సా ముఖ్యమంత్రి వెల్లడి

బొలాంగీర్, జనవరి 6—

బలిమెల ప్రాజెక్టు నిర్మాణానికయ్యే పునర్నిర్ణయించిన వ్యయాన్ని ఒరిస్సా ప్రభుత్వంతోపాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా సమంగా భరించే సమస్యను గురించి జనవరి 23వ తేదీన జరగబోయే బలిమెల కంట్రోలు బోర్డు సమావేశంలో చర్చించడం జరుగుతుందని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ ఆర్ ఎన్. సింగ్‌దేవ్ నే డిక్కడ తెలియజేశారు.

ఉభయ రాష్ట్రాలు ఈ ప్రాజెక్టును సంయుక్తంగా నిర్మించతలపెట్టాయి

ఇక్కడకు సుమారు ముప్పై మైళ్ళ దూరంలో వున్న దుంగ్రిపల్లిలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

అప్పటి ఒరిస్సా, ఆంధ్ర రాష్ట్రాల ప్రభుత్వాలు చేసుకొన్న ఒప్పందంలో నిర్మాణ లోపాల మూలంగా అదనంగా అయ్యే తొమ్మిదికోట్ల రూపాయల వ్యయంలో సగం భరించడానికి ఆంధ్ర ప్రభుత్వం సిద్ధం కావడం లేదనికూడా ముఖ్యమంత్రి చెప్పారు.

ఆ ప్రాజెక్టు నిర్మాణానికి 24 కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని మొదట్లో అందనా వేశారని, ఒప్పందంప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 12 కోట్ల రూపాయలకంటె ఎక్కువ చెల్లించనక్కరలేదని శ్రీ సింగ్‌దేవ్ చెప్పారు.

కాని, పూర్తిగా నిర్ణయించిన అంచనా ప్రకారం, వస్తువుల ధర పెరుగుదల, కూలిరేట్లు పెరుగుదల కారణంగా ప్రాజెక్టు నిర్మాణ వ్యయం 33 కోట్ల రూపాయలకు పెరిగిందని ఆయన తెలియజేసి, అందువలన అదనంగా అయ్యే తొమ్మిది కోట్ల రూపాయల వ్యయంలో ఆంధ్రప్రభుత్వం సగం చెల్లించడం సముచితమని శ్రీ సింగ్‌దేవ్ చెప్పారు.

కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్య కార్యక్రమంలో మార్పు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఖమ్మం, జనవరి 6— ఆంధ్ర ప్రదేశ్‌లో లిథియం, రసాయనిక శాఖల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, శాసనసభ్యుడు శ్రీ బలరాం వెంగళరావునకు పంపిన టెలిగ్రాములో ఖమ్మ పర్యటన కార్యక్రమం లేదని మారుస్తూ ఈ నెల 11 వ తేదీ సాయంత్రం హైదరాబాద్ రానున్నట్టు తెలిపారు.

శ్రీ రఘురామయ్య వెంటనే కాకినాడలో కొత్తగా దాదాపు ఐదులక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఎరువుల ఫ్యాక్టరీ వ్యవహారాన్ని పరిశీలించగలరు.

డాక్టర్ హరిశ్చంద్ర తిరిగి హైదరాబాద్ రాక

హైదరాబాద్, జనవరి 6— ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్చరర్ ఫెలోషిప్‌తో గత మూడునెలలపాటు విదేశాలలో పర్యటించిన ఉస్మానియా వైద్య కళాశాల పిల్లల వైద్య శాఖ ప్రొఫెసర్, చీఫ్ వార్డ్ ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టర్ హరిశ్చంద్ర మొన్న ఇక్కడకు తిరిగి వచ్చారు.

డాక్టర్ హరిశ్చంద్ర ప్రపంచ ఆరోగ్య సంస్థ ఫెలోషిప్‌ను పరిగ్రహించిన ప్రప్రథమ భారతీయుడు.

విదేశాలు దేశాలను పర్యటించిన వీరి వెంట ఆయన సతీమణి కూడా వున్నారు.

నెమలి సింహాసనం

న్యూఢిల్లీ, జనవరి 6— నెమలి సింహాసనం అద్వితీయమైన అంశం గురించి ఇరాన్ షాను మొన్న వక్తికా విలేకరుల సమావేశంలో అడిగారు.

1943-44లో తాను ఇరాన్ పర్యటించినప్పుడు సుందరమైన ఈ సింహాసనాన్ని చూసినట్టు ఒక విలేకరి అడిగారు.

తన పట్టాభిషేక సమయంలో తాను దానిని పెక్కుసార్లు చూశానని, అయితే తరువాత దాని గురించి తెలియదు కనుక తాను ఏమీ చెప్పజాలనని షా చెప్పారు.

విజయవాడలో రెండు నాటకాల ప్రదర్శనం

విజయవాడ, జనవరి 6— స్థానిక హనుమంతరాయ గ్రంథాలయం హాలులో ఇక్కడి కె.వి.ఆర్. (కె. వెంకటేశ్వరరావు) నట సమాజ్యవారు గత రాత్రి 7-30 గంటలకు శ్రీ గొల పూడి మారుతీరావు వ్రాసిన "మహానటుడు" నాటకాన్ని ప్రదర్శించారు. శ్రీయుతులు ఎం.ఎస్.ఆర్. శాస్త్రి, జి. సుబ్బారావు, కె ఎల్.రావు, కె.వి.శాస్త్రి, వి.డి.ప్రసాద్, శ్రీమతి అనూరాధ నటించారు.

మహానటుడు అన్నగా శ్రీ కె.ఎల్ రావు పీఠం నటించి ప్రేక్షకుల ప్రశంసలను పొందారు. శ్రీ ఎం. ఎస్. ఆర్. శాస్త్రి దర్శకత్వం వహించారు. అయితే, పాటలు, సంగీత, మైకులు, లైటింగు ఎఫెక్టు ప్రదర్శనను రక్తి కట్టించడానికి అవకాశం కలిగాయి.

గంట ఆలస్యంగా ప్రదర్శనను ప్రారంభించినా, సమాజ్య అర్గనైజరు శ్రీ సి. వి. గుప్త నిర్వహణ సమర్థవంతంగా వున్నది.

"రాగద్వేషాలు"

స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్ వారు మొన్నరాత్రి "రాగద్వేషాలు" నాటకాన్ని ప్రదర్శించారు. దీనిని డాక్టరు కొంగరపాటి గంగాధరరావు రచించారు.

శ్రీయుతులు సిహెచ్. రామచంద్రరావు, ఆర్. వరదరాజులు, బి. సాంబశివరావు, ఎన్. కనకయ్య, ఆర్. వి. రామారావు కుమారి రమణ నాటకంలో నటించారు.

ఈ సంస్థ చెయిర్మన్: శ్రీ ఎం సి. దాసు, కార్యదర్శి: శ్రీ ఎ. సత్యనారాయణ, నాటక కార్యదర్శి: శ్రీ సిహెచ్ రామచంద్ర రావు. దర్శకత్వం: శ్రీ ఎస్.వి ఆర్, రావు పర్యవేక్షణ. శ్రీ దేశిరాజు.

అడ్డతీగెల ఏజన్సీ సమితి బడ్జెట్టుల వివరాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, జనవరి 6— అడ్డతీగెల ఏజన్సీ ఎందాయితీ సమితి సర్వసభ్య సమావేశం ప్రెసిడెంటు శ్రీ పడాల వీరాజు అధ్యక్షతన మొన్న జరిగినది, సమావేశంలో 1968-69 సంవత్సర సవరణ బడ్జెట్టును, 1969-70 బడ్జెట్టు అంచనాలను ఆమోదిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. బి. డి. ఓ. శ్రీ గుణ్ణం సత్యనారాయణమూర్తి ఆదాయ-వ్యయ పట్టికలను సమావేశంలో ప్రవేశపెటి వివరించారు.

1968-69 సంవత్సర సవరణ బడ్జెట్టు ప్రారంభ నిల్వ. రు 2,81,291 లు కాగా మొత్తం ఆదాయం 11,78,391 లుగా ఖర్చు రు 11, 12, 515 లుగా చూపారు. 1969-70 బడ్జెట్టు అంచనా ప్రారంభనిల్వ రు 65, 876 లుగా, మొత్తం ఆదాయం రు 7,27,800 లుగా, ఖర్చు, రు 6, 95 650 లుగా చూపారు.

బడ్జెట్టు అంచనాలలో గిరిజన సంక్షేమానికి. రు 1, 20,000 లు, ప్రాథమిక విద్యకు రు 1, 53, 200 లు, సాంఘిక సంక్షేమానికి రు 98, 000 లు, గ్రామీణ నీటి సరఫరా పనులకు. రు. 40, 000 లు, సామాజికాభివృద్ధికి, రు. 1 8, 5 0 0 లు, ఆరోగ్య-పారిశుద్ధ్య పథకాలకు, రు, 47, 600 లు. రోడ్ల నిర్వహణకు, రు. 42, 000 లు. పశుపోషణకు. రు. 16, 000 లు, వ్యవసాయాభివృద్ధికి రు. 2, 800 లు, మహిళా సంక్షేమానికి రు. 15, 500 లను కేటాయిస్తూ తీర్మానించారు.



నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంలో విస్తృత ప్రచారోద్యమానికి కేంద్రమంత్రి శ్రీ కె కె షా ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్ర జనసంబంధ శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీని, సహకార మంత్రి శ్రీ విజయ భాస్కరరెడ్డిని చిత్రంలో చూడవచ్చు

హైదరాబాద్‌లో దక్షిణరాష్ట్రాల సమాచారశాఖా మంత్రుల సమావేశాన్ని ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి శ్రీ కె కె. షా

రాష్ట్రీ బాస్కెట్ బాల్ సర్వసభ్య సమావేశం

కార్యవర్గం ఎన్నిక : తీర్మానాలు

గుంటూరు, జనవరి 6— కడచిన నెలలో ఇక్కడ జరిగిన రాష్ట్రీ బాస్కెట్ బాల్ సంఘం సర్వసభ్య సమావేశంలో కార్యవర్గం ఎన్నిక జరిగింది.

ప్రధాన పోషకులు: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి

అధ్యక్షులు: శ్రీ ఎస్. మృత్యుంజయరావు, గౌరవ కార్యదర్శి, కోశాధికారి: శ్రీ ఎమ్ రామబ్రహ్మం సంయుక్త కార్యదర్శులు: శ్రీయుతులు టి. రామయ్య, వై. శ్రీనివాసరావు, పి నాగేశ్వరరావు

ఉపాధ్యక్షులు శ్రీయుతులు రమణశాస్త్రి, వెంకటేశ్వరరావు, సి. వి. సుబ్బారావు, జి. రాధాకృష్ణమూర్తి, వి సీతారామయ్య, ఆర్. విశ్వేశ్వరరావు, వై. ఎస్. ఆర్. కోటేశ్వరరావు, వి వెంకటేశ్వరరావు, ఆర్. వి. వి. యం. భూపాల్.

సౌరభ్య సంఘం అధ్యక్షులు. శ్రీ ఎమ్ వి. రామారావు, ఎ. దత్తాత్రేయులు, టి. సాంబశివరావు.

ఈ సమావేశంలోనే కొన్ని తీర్మానాలు చేశారు.

బందరు పిజికల్ డైరెక్టర్ శ్రీ కె బాలపౌరయ్యను అక్రమ ఆరోపణలు చేసినందుకు అయిదు సంవత్సరాలపాటు బహిష్కరిస్తూ తీర్మానం చేశారు.

గుంటూరు వై. ఎం. సి. ఎ. క్లబ్‌కు ఇచ్చిన కప్పు షీల్డును రెండు రోజులలోగా క్షమాపణ ఉత్తరంతోసహా ఇవ్వకపోతే క్లబ్‌ను, క్లబ్ సంఘాన్ని ఆటగాళ్ళనురెండు సంవత్సరాలవరకు బహిష్కరించడానికి, సముచితమైన న్యాయ దర్శ తీసుకోవడానికిగాను కార్యదర్శి అధికారం ఇవ్వడానికి తీర్మానం చేశారు.

టాడ్ స్మారక జాతీయ బాస్కెట్ బాల్ ట్రోఫీ రైల్వే కైవసం

కొట్టాయం, జనవరి 6— నిన్న రాత్రి ఇక్కడ జరిగిన జాతీయ బాస్కెట్ బాల్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో సౌత్ జోన్ జట్టును రైల్వే జట్టు ఓడించి టాడ్ మెమోరియల్ ట్రోఫీ గెల్చుకున్నది.

తెనాలి-రేపల్లె బ్రాంచిలైనులో స్టేషన్లకు ఇతోధిక సౌకర్యాలు

దక్షిణ మధ్య రైల్వే అధికారికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) తెనాలి, జనవరి 6—

తెనాలి-రేపల్లె బ్రాంచి లైను ఉదాసీనంగా పదలివేసిన స్థితిలో వున్నదని; ప్రయాణీకులకు ఇతోధిక సౌకర్యాలు కలుగజేయాలని శాసన మండలి సభ్యులు శ్రీ కె. రాళయ్య దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎన్ ఎస్. స్వామినాథన్ ఇటీవల ఇక్కడకు వచ్చినపుడు ఒక వినతి పత్రం సమర్పించారు

డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ ఆర్. శ్రీనివాసన్, డివిజనల్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ శ్రీ పి. శేషగిరిరావు. విజయవాడ డివిజన్ రైల్వే అధికారులతోను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ఇటీవల తెనాలి రైల్వే స్టేషన్‌ను పరిశీలించారు. తెనాలి-రేపల్లె బ్రాంచి లైనును కూడా తనిఖీచేశారు.

తెనాలి-రేపల్లె బ్రాంచి లైనులో గల అన్ని స్టేషన్లకు ప్రయాణీకులకు వెయిటింగ్ షెడ్లు, ప్లాట్‌ఫారాలకు అచ్ఛాదన, స్నానపు గదులు. మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కోరుతూ శ్రీ రాళయ్య ఒక వినతిపత్రం సమర్పించారు.

రేపల్లె తాలూకా ప్రధాన కేంద్రం, కడవటి స్టేషన్ కావడం వలనను రెండు విశ్రాంతి గదులు, పైతరగతుల వారికి వెయిటింగ్ గదులు ఏర్పరచాలని ఆయన కోరారు.

తెనాలి జంక్షన్ స్టేషన్‌లో మూడవతరగతి ప్రయాణీకులు వెయిటింగ్ హాలులో స్నానాలగది, మరుగుదొడ్లు లేవన్న సంగతి జనరల్ మేనేజరు దృష్టికి తీసుకొనివచ్చారు.

విద్యుత్ సౌకర్యాలు వున్నచోట ఉద్యోగుల క్వార్టర్లకు విద్యుత్ సౌకర్యాలు కావాలని, సంక్రాంతి పండుగముందు ప్రతి సంవత్సరం క్వార్టర్లకు వెల్లవేయించాలని, భద్రత దృష్ట్యా, రైళ్ళ రాకపోకలు హెచ్చుగా వున్నందువలనను 24 గంటలు, 12 గంటలు పని చేసే గేటును రోజంతా అడపా తడపా పని చేసేటట్టు మార్చాలని కోరుతూ దక్షిణ మధ్య రైల్వే తెనాలి శాఖ ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. రావు జనరల్ మేనేజర్‌కు ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

కొరాన్ ప్రతుల బహూకరణ

న్యూఢిల్లీ, జనవరి 6— జమాల్-ఇ-ఉలిమా-ఇ హిందీ కార్యదర్శి సర్వశ్రీయ మౌలానా అహ్మద్ సయ్యద్ అధ్యక్షతలోవున్న హిందీ ఉర్దూ కొరాన్ ప్రతులను ఇరాన్ షాకు బహూకరించారు.

మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ.ఎం. తారిక్ ఈ బహూకరణ కావించారు.

హిందీ కొరాన్ చూసి శ్రీ షా పంతో పించినట్టు శ్రీ తారిక్ అన్నారు.

రాష్ట్రీ జాతీయ క్రీడాభిరామం

మహిళల జాతీయ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలు

కేరళకు తృతీయ స్థానం

తిరువేంద్రం జనవరి 6—

జాతీయ వాలీబాల్ ఛాంపియన్ షిప్ మహిళల విభాగంలో కేరళ జట్టు హరియానా జట్టును నేటి ఉదయం జయించి తృతీయ స్థానం ఆక్రమించింది.

స్కోరు: 15-12, 15-11, 15-7

పురుషుల విభాగంలో సర్వీసెస్ జట్టు ఉత్తరప్రదేశ్ జట్టును 15-2, 15-2, 15-10 స్కోరుతో ఓడించింది.

కె, జయంత్ సాయికుమార్‌లు, మహారాష్ట్రకు చెందిన భోద్యాజి. వ్యాస్‌లను జయించి యువరాజ ట్రోఫీని గెల్చుకున్నారు.

ఆంధ్ర, పంజాబ్ ఫైనల్స్‌కు రాక

తిరువేంద్ర, జనవరి 6— జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ మహిళల విభాగంలో నిన్న ఇక్కడ జరిగిన ఆటలలో పంజాబ్ ఆంధ్ర జట్టులు ఫైనల్సులోకి వచ్చాయి.

మొదటి ఫైనల్స్‌లో ఆంధ్ర జట్టు కేరళను ఓడించింది. స్కోరు 15-11, 12-15, 15-3 6-15. 15-3.

హరియానాపై పంజాబ్ సునాయాసంగా మూడు స్ట్రెయిట్ ఆటలలో 15-11, 15-4, 15-1 స్కోరుతో గెల్చింది.

ఫైనల్స్ నేడు జరగనున్నవి.

పురుషుల జాతీయ టేబిల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్

యువరాజ ట్రోఫీ మైసూరు కైవసం

జబల్‌పూర్, జనవరి 6— ఇక్కడ జరుగుతున్న 30 వ జాతీయ టేబిల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలు పురుషుల డబుల్స్‌తో మైసూరుకు చెందిన

విశాఖపట్నం జిల్లా శరీరసౌష్ఠవ పోటీలలో ఉత్తమునిగా ఎన్నికైన శ్రీ ఎస్. రాధాకృష్ణ (నర్సాపురం)

1970 జాతీయ క్రీడోత్సవాలు

కటక్ బారాబతి స్టేడియంలో జరుగగలవట

కటక్, జనవరి 6 — 1970 లో జరిగే 24వ జాతీయ క్రీడోత్సవాలు బారాబతి స్టేడియంలో జరుగుతాయి.

క్రీడోత్సవాలను జరుపవలసిందిగా ఒరిస్సా ఒలంపిక్ సంఘం భారత ఒలంపిక్ సంఘానికి పంపిన ఆహ్వానాన్ని భారతీయ సంఘం అంగీకరించినట్టు నిన్న ఇక్కడ ప్రకటించబడింది.

బారాబతి స్టేడియంలో 1958 క్రీడోత్సవాలు జరిగాయి.

కేంద్ర మండలం రంజీట్రోఫీ

విదర్భ మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టం లేకుండా 114 పరుగులు

నాగపూర్, జనవరి 6— ఇక్కడ జరుగుతున్న కేంద్ర మండలం రంజీట్రోఫీ క్రికెట్ పోటీలో నేటి రెండవరోజు లంచ్ విరామ సమయానికి విదర్భ జట్టు ఒక్క వికెట్టు నష్టపోకుండా 114 పరుగులు చేసింది.

ఉత్తరప్రదేశ్ జట్టు మొదటి ఇన్నింగ్సులో నిన్న 194 పరుగులకు ఆలౌట్ అయింది.

విదర్భ జట్టులో మూర్తిరంజన్ 72 పరుగులతోను, అశోక్‌బాగే 40 పరుగులతోను బ్యాట్ చేస్తున్నారు.

విజయవాడ కోల్ట్సు ప్రసాద్ మెమోరియల్ ట్రోఫీ కైవసం

విజయవాడ కోల్ట్సు జట్టు ఫైనల్స్‌లో గుంటూరు కోల్ట్సుపై గెలిచి ప్రసాద్ మెమోరియల్ ట్రోఫీని గెల్చుకున్నది.

విజయవాడ జట్టు టాస్ గెల్చుకొని రమణ, శంకర్‌లతో ఇన్నింగ్స్ ప్రారంభించి 24 ఓవర్లలో 111 పరుగులుచేసి ఆలౌట్ అయింది.

గుంటూరు జట్టులోని కొండలరావు అయిదు విజయవాడ జట్టు వికెట్లు తీసుకొన్నారు.

విజయవాడ జట్టు 50 పరుగులతో విజయం సాధించింది.

మ్యాచ్ అయిన తరువాత కార్యదర్శి శ్రీ పి. ఎస్, వెంకటేశ్వరరావు అధ్యక్షతన బహుమతి ప్రదానోత్సవం జరిగింది.

ఇన్‌కమ్‌టాక్స్ కమిషనర్ శ్రీ ఎం, సి. నాయర్ బహుమతి ప్రదానం చేశారు.

శ్రీ శివరామ కృష్ణారావు వందన సమర్పణ చేశారు.

పెద్దాపురంలో క్రీడోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, జనవరి 6— తూర్పు గోదావరి జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంటు డాక్టరు ఎ. ఎస్. బాపిరాజు అధ్యక్షతన మొన్న ఇక్కడ జరిగిన శ్రీ ముప్పన బోమరాజు, వీర్రాజు స్మారక క్రీడాసంఘం సమావేశంలో 23 నుంచి 26వ తేదీవరకు శ్రీ ముప్పన వీర్రాజు హైస్కూలు గ్రౌండ్సులో ఎనిమిదవవార్షిక బాల్‌బ్యాడ్మింటన్, చెదురుగుడు, బదరంగం, పింగుపాంగ్ పోటీలను నిర్వహించవలెనని తీర్మానించారు.

తగినంతమంది వస్తాదులు దరఖాస్తులను పంపితే కుస్తీ పోటీలను కూడా నిర్వహించవలెనని క్రీడాసంఘం నిర్ణయించినది.

పూర్తి వివరాలకు "శ్రీ జట్లా యల్లారయ్య, కార్యదర్శి. టోర్నమెంట్స్ కమిటీ. పెద్దాపురం, తూర్పు గోదావరి జిల్లా" చిరునామాకు వ్రాసి తెలుసుకోవచ్చు.

ఆంధ్రజ్యోతి

సచిత్ర వార పత్రిక

సంక్రాంతి ప్రత్యేక సంచిక ఆకర్షణలు

17-1-69 80 పేజీలు వెల: 50 పైసలు

* కథలు *

పిపీలికం — శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి

చిల్లుల కంబళి — శ్రీ బొమ్మిరెడ్డిపల్లి సూర్యారావు

కొయ్య బొమ్మలు } తుమారి చాగంటి

కొయ్య చేగోడీలు } తులసి

మేఘ మల్లారి — (బెంగాలీ మూలం) విభూతి భూషణ్ వందోపాధ్యాయ్ (తెలుగు-చైతన్య)

* సీరియల్స్ *

నైమిశారణ్యం — శ్రీ యన్. ఆర్. నంది

విరామం — శ్రీ అంగర వెంకట కృష్ణారావు

జేబులో బొమ్మ — శ్రీ అబద్ధాల సత్యారావు

* నాటిక *

ఇచ్చట మందులు

అమ్మబడును — శ్రీ పొడుగు సుందరరావు

* సినిమా *

నేనూ-నా జీవితం—నటసమ్రాట్ శ్రీఅక్కినేని నాగేశ్వరరావు

అహింసామూర్తుల అమర గాథలు, చంద్రాలోకనం కార్టూన్లు, ఇల్లాలి ముచ్చట్లు, యమునాతీరే, రేడియో రివ్యూ, సంక్రాంతి గేయాలు, ముచ్చటైన ముగ్గులతో...

ముందుగా మీ కాపీకై ఏజెంటును అడగండి.

ఉచితము!

ముమ్తాజ్ బొమ్మగల పోకెట్ క్యాలెండరు టినోపాల్®

'బాల్చీకి సరిపోయే ప్రతి పొట్లముతో'

ఎంత అందమైన, వీలైన క్యాలెండరు! మీకు ఉచితముగా లభిస్తుంది. నేడే టినోపాల్ బాల్చీకి సరిపోయే పొట్లమును కొని క్యాలెండరును బహుమానముగా తీసుకోండి. ఈ పొట్లము ఒక బాల్చీడు లట్టలను తెల్లగా చేస్తుంది. ధర ఎంతో తక్కువ. 15 పైసలు మాత్రమే. ఎంత పొదుపైనదో చూడండి!

త్వరపడండి—(క్యాలెండరు) స్టాకులు కొద్దిగా ఉన్నాయి!

సర్వోత్తమ తెలుపు కోసం టినోపాల్

® టినోపాల్ కె.ఆర్. గెగీ ఎస్.ఎ. బాల్. స్విట్జర్లాండ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు.

సుహృద్ గెగీ లిమిటెడ్, పి.బి.బాక్స్ 965, బొంబాయి-1 బిఆర్

Shilpi SG 8/68 Tel

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada-2, Editor : Narla Venkateswara Rao